



సూర్యకళ
(ఫైల్ ఫొటో)

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సింహాచలం పూర్వపు ఈఓ సూర్యకళ

- రెండు రోజులుగా ఏసీబీ సోదాలు
- బయటపడిన 27 స్థిరాస్తులు... ఇళ్ల స్థలాలు, నివాస భవనాలు, వ్యవసాయ భూములు
- ఇక్కడ ఈఓగా ఉన్నప్పుడే చాలా చక్కబెట్టేశారనే ఆరోపణలు
- విజయనగరం ఆర్డీవోగా ఉన్నప్పుడు కూడా అదే పరిస్థితి - మెయిన్‌లో

చూసీచూడనట్టు, పంచాయతీల్లో కనికట్టు!

పన్ను విధింపులో కిరికిరి

వాణిజ్య సముదాయాలు/ గోదాములకు పన్ను విధింపులో అక్రమాలు

- విస్తీర్ణం మేరకు విధిస్తే భారీగా ఆదాయం
- అంతేసి వద్దంటూ కార్యదర్శులపై రాజకీయ ఒత్తిళ్లు
- శొంఠ్యాంలో పశుమాంసం పట్టుబడిన శీతల గిడ్డంగి చెల్లిస్తున్నది ఏడాదికి రూ.40 వేలు మాత్రమే
- నిబంధనల ప్రకారం చెల్లించాల్సింది రూ.1.5 లక్షలు
- నగర శివార్లలో గల నాలుగు మండలాల్లో 10 వేల చ.అ. విస్తీర్ణం పైబడిన సముదాయాలు 70



ఆనందపురం మండలం శొంఠ్యాంలో నిర్మించిన శీతల గిడ్డంగి

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీ పరిధిలో ఓ శీతల గిడ్డంగి విస్తీర్ణం 10 వేల చదరపు అడుగులకు మించి ఉంది. భూమి విలువ ఆధారంగా ఆ శీతల గిడ్డంగికి ఏడాదికి రూ.1.5 లక్షలకు పైబడి పన్ను విధించాలి. కానీ పంచాయతీ కార్యదర్శిగా గత ఏడాది వరకు పనిచేసిన ఉద్యోగి మాత్రం కేవలం రూ.40 వేలు విధించారు. ఈ లెక్కన గిడ్డంగి నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకూ పన్ను రూపేణా పంచాయతీ రూ.లక్షల్లో ఆదాయం కోల్పోయింది.

నగరానికి ఆనుకుని ఆనందపురం, భీమిలి, పెందుర్తి, పద్మనాభం మండలాల్లో 79 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న, జీవీఎంసీ సమీపంలోని పంచాయతీల్లో వాణిజ్య సముదాయాలు, గోదాములకు గిరాకీ ఉంది. నాలుగు మండలాల్లో 10 వేల చదరపు గజాలు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న సముదాయాలు సుమారు 70 వరకు ఉన్నాయి. ఐదు వేల నుంచి 10 వేల చ.అ. విస్తీర్ణం ఉన్నవి 150 వరకు ఉంటాయి. వీటి నుంచి పన్ను రూపేణా రూ.కోట్లలో ఆదాయం రావాలి. కానీ పన్నులు ఎక్కువ వేయొద్దని పంచాయతీలపై రాజకీయ నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. కొందరైతే గ్రామ పంచాయతీ కార్యదర్శులను బెదిరిస్తున్నారు. వాణిజ్య సముదాయాల నుంచి నిబంధనల మేరకు పన్నులు వసూలు చేయడంలో కొందరు సర్పంచులు కచ్చితంగా పనిచేస్తుంటే, మరికొందరు వాణిజ్య సముదాయాల యజమానులకు అనుకూలంగా ఉంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీ పరిధిలో పశు మాంసం (అందులో కొంత గోమాంసం కూడా ఉందని తేలింది)నిల్వ చేసిన శీతల గిడ్డంగి మధ్య కోస్తా జిల్లాలకు చెందిన కూటమి పార్టీకి చెందిన నాయకుడిదిగా చెబుతున్నారు. ఈ గిడ్డంగి పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. పంచాయతీ నిబంధనల ప్రకారం గిడ్డంగి యజమాని ఏటా రూ.1.5 లక్షల వరకు పన్ను చెల్లించాలి. కానీ కేవలం రూ.40 వేల మాత్రమే చెల్లిస్తున్నారు. తాజాగా గోమాంసం నిల్వ చేసినట్టు వివాదం చేలరేగడంతో పంచాయతీ కార్యదర్శి అప్రమత్తమై రూ.89 వేలకు పన్ను పెంచారు. గోదాము యజమాని తనకున్న పలుకుబడితో నామమాత్రపు పన్ను చెల్లించేలా అధికారులపై ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే గిడ్డంగికి రూ.1.5 లక్షల పన్ను వేయాలని శొంఠ్యాం పంచాయతీ ... మిగతా 6వ పేజీలో

‘మై రెస్టారెంట్’లో నిల్వ ఆహారం

- 30 కిలోల వరకూ గుర్తించిన ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారులు
- చికెన్ ఫ్రై, రొయ్యల కూర, ఫిష్ ఫ్రై, పన్నీరు, మష్రూమ్ (పుట్టగొడుగులు) కూరలు...
- కేసు నమోదు



స్వాధీనం చేసుకున్న నిల్వ ఆహారం


విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

కస్టమర్ల ఆరోగ్యం ఏమైపోతే తమకేంటి అన్నట్టుగా నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. రోజుల తరబడి నిల్వ ఉన్న ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నాయి. ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటికే ఈ విషయం వెల్లడైంది. తాజాగా శనివారం మధ్యాహ్నం ఇసుకతోట సమీపంలోని ‘మై రెస్టారెంట్’లో తనిఖీలు నిర్వహించగా సుమారు రూ.30 వేలు విలువజేసే 30 కిలోల నిల్వ ఆహారాన్ని గుర్తించారు. ఇందులో చికెన్ ఫ్రై, లెగ్ పీస్‌లు, రొయ్యల కూర, ఫిష్ ఫ్రై, పన్నీరు, మష్రూమ్ (పుట్టగొడుగులు) కూరలు ఉన్నాయి. వీటిని రెండు, మూడు రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి వినియోగదారుల ఆర్డర్‌ను బట్టి వేడి చేసి వడ్డిస్తున్నట్టు అధికారుల తనిఖీల్లో తేలింది. ఈ నిల్వ ఆహారాన్ని అధికారులు ధ్వంసం చేయడంతోపాటు సదరు రెస్టారెంట్‌పై కేసు నమోదుచేశారు. ఇకపోతే, కిచెన్‌లో వాతావరణం కూడా అత్యంత దారుణంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తనిఖీలు నిర్వహించిన ... మిగతా 6వ పేజీలో

గోశాలటు కబేళా!

అక్రమంగా తరలిస్తున్న ఆవులను గోశాలలకు అప్పగిస్తున్న పోలీసులు

- అక్కడి వారితో కబేళా నిర్వాహకుల మిలాఖత్
- రైతులకు ఇచ్చినట్టు రాసుకుని అప్పగిస్తున్న వైనం
- నగరంలో యథేచ్ఛగా గోవధ
- నిష్ఫలమవుతున్న పోలీసు చర్యలు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

గోవుల రవాణా, వధకు అడ్డుకట్ట వేయడంపై దృష్టిసారించిన పోలీస్ అధికారులు గోశాలల నిర్వహణలో అక్రమాలపై దృష్టిసారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గోవులను రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి, గోవులను గోశాలలకు అప్పగిస్తున్నా, అక్కడి నిర్వాహకులు తిరిగి వాటిని కబేళాలు నడిపే వారికే విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

దేశంలో గోవధ నిషేధం. కబేళాల్లో ఆవులను సంహరిస్తే కేసులు పెట్టి అరెస్టు చేయాలి. అక్రమంగా గోవులను తరలించడం కూడా నేరమే. అయినప్పటికీ రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా నగరంలో గోవధ జరుగుతోంది. యథేచ్ఛగా గోమాంసం విక్రయాలు సాగిపోతున్నాయి. నగర ప్రజలకు మేక, గొర్రె మాంసం అందుబాటులో ఉంచేందుకు మారికవలస వద్ద కబేళాను ఏర్పాటుచేశారు. దీనికి అన్ని శాఖల అనుమతులున్నాయి. అయితే అక్కడ కూడా గోవధ చేయకూడదు. కానీ రైల్వేన్యూకాలనీ, వన్‌టౌన్ రెల్లివీధి, గాజువాక, ఆరిలోవ తదితర ప్రాంతాల్లో జీవీఎంసీ ట్రేడ్ లైసెన్స్‌ల ముసుగులో అనధికారిక కబేళాలు నిర్వహిస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో జరిగే వారపుసంతల నుంచి గోవులను కొనుగోలు చేసి వాహనంలో పదుల సంఖ్యలో ఆవులు, లేగదూడలను నగరంలోని అనధికార కబేళాలకు తరలిస్తున్నారు. వాటిని వధించి మాంసాన్ని స్థానికంగా విక్రయదారులకు, హోటళ్లకు, ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గోవధపై హిందూ పరిరక్షణ సంఘాలు, బీజేపీ అనుబంధ సంఘాలు ఉద్యమిస్తుండడంతో గోవుల రవాణాపై పోలీసులు దృష్టిసారించారు. కబేళాలకు గోవులను తరలిస్తున్న వాహనాలను పట్టుకుని, డ్రైవర్లు, వ్యాపారులపై కేసులు నమోదుచేస్తున్నారు. ఆయా వాహనాల్లోని ఆవులను సమీప గోశాలలకు అప్పగిస్తున్నారు.

పక్క జిల్లాకు తరలింపు

జిల్లాలో అధికారిక గోశాలలు లేవు. దాంతో ఇక్కడ పట్టుకున్న గోవులను విజయనగరం జిల్లాకు తరలిస్తున్నారు. అక్కడి గోశాలల ... మిగతా 6వ పేజీలో

తీరంలో ఘోరం

సముద్రంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

- స్నానానికి దిగి కెరటాల తాకిడికి కొట్టుకుపోయిన వైనం



గల్లంతైన శ్రీఆదిత్య (ఫైల్ ఫొటో)



తేజస్ (ఫైల్ ఫొటో)

మద్దిలపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

సముద్ర స్నానానికి దిగిన ఇద్దరు విద్యార్థులు కెరటాల తాకిడికి గల్లంతవ్వగా, మరో ఇద్దరు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం నగరంలోని వుడా పార్కు వెనుక బీచ్‌లో జరిగింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక బుల్లయ్య కళాశాలలో డిగ్రీ మైక్రో బయాలజీ మూడో సంవత్సరం చదువుతున్న నరేంద్రపురపు శ్రీఆదిత్య (20), మానేపల్లి తేజస్ (20), మరో ఆరుగురితో కలిసి శనివారం సాయంత్రం వుడా పార్కు వెనుక ఉన్న బీచ్ లైట్‌హౌస్ వద్దకు వెళ్లారు. కాసేపు బీచ్‌లో సరదాగా గడిపారు. శ్రీఆదిత్య, తేజస్‌లతో పాటు మరో ఇద్దరు సముద్ర స్నానానికి దిగారు. నలుగురు స్నానం చేస్తుండగా అలల తాకిడికి లోపలకు కొట్టుకుపోయారు. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. శ్రీఆదిత్య, తేజస్‌లు అలల్లో చిక్కుకుని గల్లంతయ్యారు. కళ్ల ఎదుటే స్నేహితులు సముద్రం లోపలకు కొట్టుకుపోవడంతో సహచరులు కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక మత్స్యకారుల బోట్లు, కోస్ట్‌గార్డు బోట్లతో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 11 గంటల సమయానికి కూడా విద్యార్థుల ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

‘సమగ్ర శిక్ష’లో సెక్టోరియల్ పోస్టుల భర్తీకి కసరత్తు

- 55 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన స్కూలు అసిస్టెంట్లు/ఎస్జీటీలకు అవకాశం

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సమగ్ర శిక్ష విభాగంలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్ అధికారుల నియామకానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇటీవల ఇద్దరు సెక్టోరియల్ అధికారులు మాతృ శాఖ (విద్యాశాఖ)కు వెళ్లిపోయారు. మరో రెండు పోస్టులు రెండేళ్ల నుంచి ఖాళీగా ఉన్నాయి. దీంతో కార్యాలయంలో పని ఒత్తిడి పెరిగింది. అదేవిధంగా పాఠశాలల్లో పథకాల అమలు తీరు పర్యవేక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో కమ్యూనిటీ మొబిలేషన్ ఆఫీసర్ (సీఎంవో), అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ (ఏపీవో), బాలికా అభివృద్ధి అధికారి (జీసీడీవో), సహిత విద్యా సమన్వయకర్త (ఐఈ కో-ఆర్డినేటర్) పోస్టుల నియామకానికి జిల్లా కలెక్టర్ అనుమతించారు. ఉమ్మడి జిల్లాలో పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తూ 55 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన స్కూలు అసిస్టెంట్లు/ఎస్జీటీలు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్ష ఏపీసీ జె.చంద్రశేఖరరావు తెలిపారు. విశాఖ జిల్లాలోని 11 మండలాల్లో పనిచేసే టీచర్లకు తొలుత ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీఎంవో, ఏపీవో పోస్టుల్లో ఫారెన్ సర్వీస్ నిబంధనల మేరకు నియమిస్తామని, జీసీడీవో, ఐఈ కో-ఆర్డినేటర్ పోస్టులను డిప్యూటేషన్‌పై తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

భారీ ఎత్తున విశాఖ ఉత్సవ్

- భీమిలి, అరకు ఉత్సవ్‌లు కూడా కలిపి నిర్వహణ
- కనీసం ఐదు రోజులు, గరిష్ఠంగా వారం నిర్వహించేందుకు యోచన
- ప్రపంచ రికార్డు సాధించేలా ఏర్పాట్లు
- భారీ క్రిస్మస్ ట్రీ ఏర్పాటు?



విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

విశాఖ ఉత్సవ్‌ను ఈసారి భారీఎత్తున నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఈ నెలాఖరున 29, 30 తేదీల్లో నిర్వహించాలని తలపెట్టిన భీమిలి ఉత్సవ్‌ను, జనవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహించాలనుకున్న అరకు ఉత్సవ్‌ను రద్దు చేసింది. ఇవన్నీ కలిపి ఒకేసారి దాదాపు వారం రోజులు ఘనంగా నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

గతంలో విశాఖ ఉత్సవ్‌తో పాటే భీమిలి, అరకు ఉత్సవ్‌లు నిర్వహించేవారు. వైసీపీ ప్రభుత్వం ఒకటి, రెండుసార్లు ఏ ఉత్సవ్‌కు ఆ ఉత్సవ్‌ను విడదీసి నిర్వహించింది. ఆ తరువాత వాటిని గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్వ పద్ధతిలో పర్యాటకాభివృద్ధికి ఈ ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఏడాది ముందు భీమిలి ఉత్సవ్ నిర్వహించాలని పర్యాటక శాఖాధికారులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెండుసార్లు సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఇరవై రోజుల క్రితం అరకులోయలో సమావేశం ఏర్పాటు చేసి ఉత్సవ్‌పై చర్చించారు. వీటికి అవసరమైన నిధుల కోసం పర్యాటక శాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాయగా, విడివిడిగా వద్దని, అన్నీ కలిపి ఒకేసారి ‘విశాఖ ఉత్సవ్’ పేరుతో నిర్వహించాలని సూచించింది. గతంలో ఈ ఉత్సవాలు మూడు రోజులు మాత్రమే నిర్వహించేవారు. డిసెంబరు నెలలో క్రిస్మస్, ఆదివారం సెలవు కలిసి వచ్చేలా చూసుకొని తేదీలు ఖరారు చేసేవారు. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్లో ట్రెజర్ హంట్, అరకులో బెలూన్ ఉత్సవ్, హెలీ టూరిజం వంటి ప్రత్యేక ఆకర్షణలతో మూడు రోజులు సంబరంగా చేసేవారు. ఈసారి అంతకు మించి నిర్వహించాలని, కనీసం ఐదు రోజులు, గరిష్ఠంగా వారం రోజులు ఉత్సవ్ ఉండాలని ప్రభుత్వ పెద్దలు సూచించినట్టు సమాచారం. యోగాంధ్ర మాదిరిగా భారీఎత్తున నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పే ఆలోచనలో ఉన్నారు. ఇందులో భాగంగా భారీ అలంకరణలతో ‘క్రిస్మస్ ట్రీ’ పెడతారని విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఏ ఉత్సవమైనా నిధులు చాలా ముఖ్యం. పర్యాటక శాఖకు ఇదే పెద్దలోటు. వీటిని ఎలా సమకూరుస్తారనే దానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. వీటిపై రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది.

నగరంలో ఆంధ్ర కింగ్



బీచ్‌రోడ్డులో జరిగిన ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ మ్యూజికల్ కన్సర్ట్‌లో హీరో రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. - వార్త 7లో

6న భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్

- ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు
- 28 నుంచి టికెట్ల విక్రయాలు ప్రారంభం



విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబరు 6న పీఎం పాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరగనున్న అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌కు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గ్యాలరీల్లో సక్రమంగా లేని సీట్లను తొలగించి కొత్తవి ఏర్పాటుచేస్తున్నారు. అలాగే పిచ్, అవుట్ ఫీల్డ్‌కు సంబంధించి కొత్తగా చేపట్టాల్సిన పనులు లేకపోయినా, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

28 నుంచి టికెట్ల అమ్మకాలు

భారత్, దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ టికెట్ల అమ్మకాలు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు తెలిపారు. అమ్మకాలకు 22 వేల టికెట్లు అందుబాటులో ఉంచామని, అన్నీ డిస్ట్రిక్ జొమాటో వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో జరుగుతాయని పేర్కొన్నారు. దాదాపు అన్ని టికెట్లు ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచిన నేపథ్యంలో గతంలో మాదిరిగా కేంద్రాలు ఏర్పాటుచేసి ఆఫ్‌లైన్‌లో అమ్మకాలు చేపట్టే అవకాశాలు లేనట్టే.

టికెట్ ధరలు: రూ.1,200, 2,000, 2,500, 3,000, 3,500, 4,000, 5,000, 10,000, 15,000, 18,000.

ఖాళీగానే డీఆర్వో, ఆర్డీవో పోస్టులు!

- ఆ పోస్టుల్లో ఉన్న అధికారులు నెల రోజుల కిందట బదిలీ
- ఇప్పటికీ ఎవరినీ నియమించని వైనం
- కీలక పోస్టులు ఖాళీగా ఉండడంతో జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి
- ఆర్డీవో పోస్టు కోసం పలువురి యత్నం

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖ ఆర్డీవో పోస్టులు దాదాపు నెల రోజుల నుంచి ఖాళీగా ఉన్నాయి. కార్యక్రమాలు, సదస్సులు, ప్రముఖుల పర్యటనలతో బిజీగా ఉండే విశాఖ జిల్లాలో ఈ రెండు పోస్టులు ఎంతో కీలకమైనవి. ఇద్దరు అధికారులూ లేకపోవడంతో ఇటీవల భాగస్వామ్య సదస్సు నిర్వహణ సమయంలో రెవెన్యూ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి భవానీశంకర్, ఆర్డీవో శ్రీలేఖ మధ్య వివాదం తలెత్తడంతో ఇద్దరినీ గత నెల 20వ తేదీన ప్రభుత్వం బదిలీ చేసింది. ఇరువురికి ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. ఇక్కడ డీఆర్వో, ఆర్డీవో పోస్టుల్లో ఎవరినీ నియమించలేదు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు డీఆర్వోగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. అలాగే హెచ్‌పీసీఎల్ ఎస్డీసీ సుధాసాగర్‌ను ఇన్‌చార్జి ఆర్డీవోగా తాత్కాలికంగా నియమించారు. ఐఏఎస్ అధికారికి డీఆర్వో బాధ్యతలు అప్పగించారు. నెల రోజులపాటు రెండు పోస్టులను ఖాళీగా ఉంచడం ఇప్పటివరకూ జరగలేదని కొందరు రిటైర్డు రెవెన్యూ ఉద్యోగులు చెబుతున్నారు. రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నానికి ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. దీనికితోడు విశాఖలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, ఇతర కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతాయి. ఆయా కార్యక్రమాలకు వచ్చే ప్రముఖులకు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలకడం నుంచి స్థానికంగా పర్యటనలు, ఇతర ప్రొటోకాల్ బాధ్యతలు ఆర్డీవో చూస్తుంటారు. ప్రముఖులకు వాహనాలు, వసతి సౌకర్యం కల్పించడం, సదస్సు ... మిగతా 6వ పేజీలో

కూరగాయల ధరలు తగ్గించండి

- టోకు వర్తకులకు అధికారుల సూచన

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో కూరగాయల ధరలు బాగా పెరిగినందున వాటిని తగ్గించి విక్రయించడానికి సహకరించాలని టోకు వర్తకులను వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులు కోరారు. జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్‌లో శనివారం వర్తకులతో సమావేశమయ్యారు. కూరగాయల ధరల పెరుగుదలపై చర్చించారు. వర్షాల కారణంగా పంటలన్నీ పోయాయని, ఎక్కడెక్కడి నుంచో తెప్పిస్తున్నామని, వాటికి రవాణా ఖర్చులు అధికంగా అవుతున్నాయని వర్తకులు చెప్పారు. మదనపల్లెలోనే టమాటా కిలో రూ.50 టోకున అమ్ముతున్నారని వివరించారు. ఇప్పటివరకూ కిలోకు ఎంత లాభం వేసుకుంటున్నారో అందులో సగం తగ్గించుకొని సరకులు సరఫరా చేయాలని అధికారులు సూచించారు. జనవరి నెల వరకూ కొత్త పంటలు మార్కెట్‌కు వచ్చే అవకాశం లేనందున అంతవరకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం తరఫున టమాటా కొనుగోలు చేసే అవకాశాలు కూడా పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గోపాలపట్నం కార్యాలయం అధికారులతోపాటు పలు రైతుబజార్ల ఈఓలు కూడా పాల్గొన్నారు.



ఆలయంలో భక్తుల రద్దీ

సింహగిరికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహ స్వామి దర్శనానికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా సరిహద్దు గ్రామాలకు చెందిన భక్తులు సూర్యోదయానికి ముందే సింహాచలం చేరుకున్నారు. తొలుత వరాహ పుష్కరిణిలో స్నానాలు చేసి, భైరవస్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సింహగిరికి చేరుకుని గంగధారలో స్నానాలు ఆచరించి అప్పన్నస్వామిని దర్శించుకున్నారు.

జనాభా గణన బాధ్యతాయుతంగా చేపట్టాలి

- కేంద్ర జనగణన డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ శర్మ
- సర్వే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో సమావేశం

భీమునిపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జనాభా గణనను బాధ్యతాయుతంగా చేపట్టాలని కేంద్ర హోమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆఫీస్ ఆఫ్ ది రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వీవీఎల్ఎన్ శర్మ అన్నారు. శనివారం ఆయన జోనల్ కార్యాలయంలో జనాభా సర్వేపై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో సుమారు 30 లక్షల వరకూ సిబ్బంది పాల్గొంటున్నారని, ఈ సర్వే చాలా ప్రాధాన్యతతో కూడుకున్నదని తెలిపారు. 2047లో భారత్ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదగడానికి సర్వేలో సేకరించిన డేటా ప్రామాణికంగా అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పన చేస్తారని చెప్పారు. ఇది దేశం



సర్వే సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ శర్మ

కోసం, దేశ భక్తితో చేస్తున్న సేవగా భావించాలన్నారు. 2011లో జన గణన మాన్యువల్‌గా జరిగిందని, ఇప్పుడు సాంకేతికను వినియోగించుకుని డిజిటల్‌గా జరుగుతున్నందున క్షేత్రస్థాయిలో సంపూర్ణమైన సమాచారం నమోదు చేయాలన్నారు. నగర పరిధిలోని రెండు, మూడు వార్డుల్లో ప్రీటెస్ట్ సర్వే జరుగుతుందన్నారు. సర్వేకి క్షేత్రస్థాయిలో వెళ్లేటప్పుడు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు, ప్రజల నుంచి ఇబ్బందులు ఉంటే తెలియజేస్తే ఢిల్లీకి వెళ్లిన తర్వాత సంబంధిత డిజిటల్ లేఅవుట్ మ్యాపింగ్, హోమ్ లిస్టింగ్ ఆపరేషన్స్ యాప్‌లను మార్పు చేస్తామని తెలిపారు. దీనిపై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు స్పందిస్తూ రెండు యాప్‌లతో రెండు సార్లు ప్రజలను కలిసే కంటే ఒకేసారి రెండు యాప్‌లను వినియోగించేలా ఉంటే పని సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. తొలుత ఆయన క్షేతస్థాయిలో పరిశీలనకు సుభాష్ రోడ్‌లోను, కృష్ణాకాలనీ యోగాశ్రమం వెనుక భాగంలో ఉన్న ప్రజల వద్దకు వెళ్లి మాట్లాడారు.సర్వేకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జోనల్ కమిషనరు అయ్యప్పనాయుడు, డిప్యూటీ డైరెక్టర్ సెన్సస్ ఆపరేషన్స్ ఎస్. దయాసాగర్, సెన్సస్ జిల్లా ఇన్‌ఛార్జి పి. రేవతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

భీమునిపట్నం (రూరల్), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండేళ్లలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ ఎస్. సంతోషి కుమారి శనివారం నగదు పురస్కారాలు అందించారు. 2023లో మంచి ఫలితాలు సాధించిన ఈగల దివ్యకు రూ. 3 వేలు, గురబిల్లి అప్పలరెడ్డికి రూ. 2 వేలు, తిప్పల గీతకు రూ. 1000 ఇచ్చారు. అలాగే 2024లో మొదటి మూడు స్థానాలు పొందిన రిత్విక్ రెడ్డి, సంపత్ వినాయక్, నూరింటి మనీషాకు కూడా అదే మొత్తాన్ని అందించారు. ఈ ఏడాది పరీక్షల్లో మొదటి స్థానాలు పొందిన వారికి కూడా నగదు బహుమతులు అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి. శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ బి. సోమేశ్వరరావు, సభ్యులు పల్లా మురళి, గురబిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో పోలీసుల తనిఖీలు

పద్మనాభం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణాపురం జగనన్న కాలనీలో పద్మనాభం పోలీసుస్టేషన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఉదయం 5.30 నుంచి 6.30 వరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేకుండా వినియోగిస్తున్న 8 బైక్‌లు, ఒక ఆటోను సీజ్ చేశారు.



సీజ్ చేసిన వాహనాల వద్ద సీఐ శ్రీధర్

'చదువుతో పాటు ఆరోగ్యమూ ముఖ్యమే'

తగరపువలస, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) :విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే అవసరమని కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి అన్నారు. శనివారం తగరపువలస అవంతి ఫార్మా కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒత్తిడికి దూరంగా ఉండడంతో పాటు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల కార్యదర్శి ఎం. ప్రియాంక, ప్రిన్సిపాల్ పూర్ణ నాగశ్రీ, డైరెక్టర్ చంద్రశేఖర్, పిడి కోలా చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ ఐ. వాణి, తదితరులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సింహాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గాంధీనగర్ కాలనీకి చెందిన ఇమంది లక్ష్మి (52) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. భైరవవాక వద్ద కొబ్బరికాయల విక్రయాలు చేసుకుని జీవనం సాగిస్తున్న లక్ష్మి వేకువజామున ఇంటి నుంచి దుకాణానికి నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. రోడ్డుపై రక్తపు మడుగులో పడి వున్న ఆమెను కొందరు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నిరసన

కొమ్మాది, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను కట్టుబానిసలుగా చేసి యజమానులకు ప్రయోజనాలు చేకూర్చడానికి బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను అమలు చేసిందని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ శనివారం జోన్-2 కార్యాలయం అంబేడ్కర్ విగ్రహం వద్ద సీటూ మధురవాడ నాయకులు కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధురవాడ జోన్ అధ్యక్షుడు డి. అప్పలరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల కార్మికులు వ్యతిరేకిస్తున్న లేబర్ కోడ్స్‌ను కేంద్రం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామప్పడు, శేషుబాబు, నరసింగరావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాల వికాస్ దినోత్సవం

భీమునిపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మోతీలాల్ వీధిలో వున్న భగవాన్ సత్యసాయి సేవా సమితిలో బాబా శత జయంత్యుత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 19న మహిళా దినోత్సవం, 20న సేవా దినోత్సవం, 21న యువజన దినోత్సవం నిర్వహించారు. శనివారం బాల వికాస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. సాయంత్రం సాయి వ్రతం చేశారు. ఆదివారం ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం మహా నారాయణసేవ నిర్వహిస్తామని సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.

అమెరికా యూనివర్సిటీతో గాయత్రీ విద్యా పరిషత్ ఎంఓయూ

కొమ్మాది, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి అమెరికా యూనివర్సిటీతో ఎంఓయూ చేసుకున్నట్టు గాయత్రీ విద్యా పరిషత్ కార్యదర్శి ఆచార్య సోమరాజు తెలిపారు. శనివారం ఆయన కొమ్మాది గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలలో అమెరికాకు చెందిన బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీతో (బిజిఎస్‌యూ) పరిశోధన, విద్యాభివృద్ధికి సంబంధించి ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా బిజిఎస్‌యూ ప్రెసిడెంట్ రాడ్నిరోజర్స్ ప్రోవెస్ట్, గాయత్రి విద్యా పరిషత్ ఉపాధ్యక్షుడు దక్షిణామూర్తి ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.



రుషికొండ వద్ద ముందుకు చొచ్చుకు వస్తున్న సముద్రం

అల్లకల్లోలంగా తీరం

సాగర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో సాగర్‌నగర్, రుషికొండ తీరాల్లో అలలు ఎగసి పడుతున్నాయి. సముద్రం కూడా బాగా ముందుకు వస్తుండడంతో తీరం కోతకు గురవుతున్నది. సాగర్‌నగర్ తీరంలో ఇటీవల బీచ్‌లోకి వెళ్లేందుకు వేసిన మట్టి రోడ్డు కోతకు గురైంది. రుషికొండ బీచ్‌లో అలలు తీరం దాటి ముందుకు వస్తున్నాయి. బీచ్‌ల్లో విధులు నిర్వహించే లైఫ్‌గార్డులు సందర్శకులను సముద్ర స్నానాలకు దిగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కాగా అల్పపీడనం ప్రభావంతో తీర ప్రాంతాల్లో చలి ప్రభావం తగ్గింది. భిన్నమైన వాతావరణం నెలకొంది. భారీ వర్షం సూచనలు ఉండడంతో అందరూ అప్రమత్తంగా ఉండాలని చినగదిలి రూరల్ తహశీల్దార్ హెచ్చరికలు జారీ చేశారు. రుషికొండ బీచ్‌లో ప్రమాద హెచ్చరికలను జారీ చేస్తూ ఎరుపు రంగు జెండాలు ఏర్పాటు చేశారు.

మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా సంజీవయ్య

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్ సంజీవయ్యను విజయవాడ ఐజీ కార్యాలయం నుంచి అనకాపల్లి జిల్లా మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. ఆయన జోన్-1 అంటే ఉత్తరాంధ్రాకు చెందిన అధికారి. గతంలో మధురవాడ, భీమిలి కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. భీమిలిలో ఉన్నప్పుడు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఏసీబీ కేసు నమోదైంది. అది విచారణలో ఉంది. ఆ తరువాత ఆయన విజయవాడలోని ఐజీ కార్యాలయానికి వెళ్లిపోయారు. వైసీపీ హయాంలో రిజిస్ట్రేషన్ శాఖకు ఐజీగా ఒకరు డిప్యుటేషన్‌పై వెళ్లారు. ఆయన దగ్గర చేరి, ఎక్కడెక్కడి నుంచి ఎలా వసూళ్లు చేయవచ్చునో వివరించి, ఆ బాటలోకి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో ఐజీ కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్ కోసం సంజీవయ్య విశాఖపట్నం నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూటమి ప్రభుత్వం వచ్చాక విచారణ చేసింది. ఆ ఐజీ వెనక్కి వెళ్లిపోయారు. మరో ఐజీ వచ్చారు. అప్పుడు కూడా సంజీవయ్య కొన్నాళ్లు తన హవా నడిపించారు. స్వామి కార్యం, స్వకార్యం పూర్తి చేసుకుంటున్నారని తెలిసి పక్కనపెట్టారు. కొద్దినెలల క్రితం కొత్త ఐజీ బాధ్యతలు తీసుకున్నారు. సంజీవయ్యతో జాగ్రత్తగా ఉండాలని కొందరు సూచించడంతో దూరం పెట్టారు. రెండు రోజుల క్రితం అక్కడి నుంచి మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి జిల్లాలో మాడుగుల పెద్దగా ఆదాయం ఉండని ప్రాంతం. అక్కడ పనిచేసే సబ్ రిజిస్ట్రార్ మొన్న జూన్‌లో పదవీ విరమణ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌తోనే నడిపిస్తున్నారు. ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో సంజీవయ్యను నియమించారు. సోమవారం బాధ్యతలు చేపడతారని తెలిసింది. ఇటీవల విశాఖలో డీఐజీ కార్యాలయానికి వచ్చి మాడుగుల కాకుండా మరేదైనా పోస్టింగ్ కోసం యత్నించి విఫలమైనట్టు సమాచారం.

మజ్జివలస కల్లాల్లో అంధకారం

భీమునిపట్నం (రూరల్), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మజ్జివలస పంచాయతీ పరిధిలోని కల్లాలు గ్రామంలో మూడు రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లే వైరు కాలిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో 62 ఇళ్లు ఉన్నాయి. విద్యుత్ సరఫరా లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి, కొత్త వైరు వేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. బడ్జెట్ లేకపోవడం వల్ల కొత్త వైరు ఏర్పాటు చేయడం కదరదని, ప్రతిపాదనలు పంపామని అంతవరకు పాత వైరుకు మరమ్మతులు చేసి, తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నామని ఆ శాఖాధికారులు చెబుతున్నారు. సమస్య పరిష్కారానికి పాలకులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

విజినిగిరిపాలెం రైతులకు అందని 'సుఖీభవ'

సింహాచలం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 98వ వార్డు శివారు విజినిగిరిపాలెం గ్రామానికి చెందిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందని ద్రాక్షగా మిగిలాయి. సింహాచలం దేవస్థానంతో ముడిపడిన పంచ గ్రామాల భూ సమస్య ఇక్కడి రైతులను ప్రభుత్వ పథకాలకు అనర్హులను చేస్తోంది. రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి ఏ పథకం ఇక్కడి రైతులకు అందడం లేదు. అంతేకాదు ప్రభుత్వం ద్వారా లభించే రాయితీ ఎరువులు, విత్తనాలు, ఉచిత విద్యుత్, పంపుసెట్లు, మోటార్లు వంటివి కూడా రావడం లేదు. ఈ విషయమై పాలకులు, అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ఆటో డ్రైవర్ నిజాయతీ

ఆనందపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రూపాయికి కూడా కక్కుర్తి పడుతున్న ఈరోజుల్లో - రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఒక ఆటోడ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నాడు. విజయనగరం జిల్లా భోగాపురం మండలానికి చెందిన ఆటోడ్రైవర్ దుక్క గోవింద్ శనివారం ఆనందపురం మీదుగా మధురవాడకు వెళ్తున్నాడు. భీమిలి క్రాస్ రోడ్డు సమీపంలో కామత్ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై లాప్‌టాప్ దొరికింది. వెంటనే తన స్నేహితుల సలహా తీసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లాప్‌టాప్‌ను అందజేశారు. ఆనందపురం సీఐ చింతా వాసునాయుడు అయన్ను అభినందించారు. లాప్‌టాప్ పోయిన వారు స్థానిక పోలీసు స్టేషన్‌లో సంప్రతించాలని సీఐ సూచించారు.



సీఐకి ల్యాప్‌టాప్ అందిస్తున్న ఆటో డ్రైవర్ గోవింద్

'ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం'

మధురవాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పేదల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ళ పైడిరాజు అన్నారు. నగరంపాలెంలో శనివారం ఆ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1925 డిసంబరు 26న సీపీఐ ఏర్పడిందన్నారు. వచ్చే నెలలో జరిగే పార్టీ వందేళ్ల ఉత్సవాలను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, అప్పారావు, పాత్రుడు, రమణ, నరసింహులు పాల్గొన్నారు.

'మై రెస్టారెంట్'లో నిల్వ ఆహారం

... 5వ పేజీ తరువాయి

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు మాట్లాడుతూ రెస్టారెంట్‌లో భారీగా నిల్వ చేసిన ఆహారాన్ని గుర్తించామన్నారు. సుమారు 30 కిలోల ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి వినియోగదారులకు వేడి చేసి వడ్డిస్తున్నట్టు గుర్తించామన్నారు. ఈమేరకు ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. నగర పరిధిలోని అనేక హోటళ్లలో ఇదే తరహాలో నిల్వ ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని, కాబట్టి వినియోగదారులు హైజీన్ ఫుడ్ ఇస్తున్నదీ లేనిదీ చూసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

గోశాల టు కబేళా!

... 5వ పేజీ తరువాయి

నిర్వాహకులకు పశులను అప్పగించిన తర్వాత అకనాలెడ్జ్‌మెంట్ తీసుకుని రికార్డుల్లో ఎన్నిఆవులు, దూడలను అప్పగించారో నమోదు చేయాలి. నిరుపేదలు, పాడి పెంపకంపై ఉత్సాహం చూపేవారికి అక్కడి నిర్వాహకులు వాటిని ఉచితంగా అందజేయాలి. ఆ సమయంలో వారి ఆధార్‌కార్డు జెరాక్స్, చిరునామా, ఫోన్ నంబరు రికార్డుల్లో నమోదుచేయాలి.

అక్రమంగా కబేళాకు

ఇలా గోశాలలకు చేరిన ఆవులు తిరిగి అడ్డదారుల్లో కబేళాకు తరలిపోతున్నాయి. కబేళా నిర్వాహకులు గోశాలలను నిర్వహించే వారితో ఇప్పటికే మిలాఖత్ అయిపోయారు. వారికి డబ్బు ఆశచూపించి, పశుపోషణకు ముందుకు వచ్చిన రైతులకు అప్పగించినట్టుగా రికార్డుల్లో రాయించి, వాహనాలపై కబేళాకు తరలిస్తున్నారు. ఇందుకోసం నకిలీ ఆధార్‌కార్డు నంబర్లు, ఇతర పత్రాలు సమర్పిస్తున్నట్టు సమాచారం. ఈ అక్రమానికి గోశాలల నిర్వాహకులు పూర్తిగా సహకరిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు చర్యలు నిష్ఫలమవుతున్నాయి.

ఎవరిది బాధ్యత

గోశాలల నుంచి మళ్లీ కబేళాలకే ఆవులు తరలిపోతున్న సమాచారం పోలీసుల వద్ద ఉన్నప్పటికీ, వారు పట్టించుకోవడం లేదు. అప్పగించిన ఆవులు ఎలా ఉన్నాయి?, ఎవరికైనా ఉచితంగా పోషణకు అందజేశారా, వారి వద్ద ఆవులున్నాయా?...లాంటి తనిఖీలు చేపట్టడం లేదు.

దీనిపై పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తే ఆ పని పశుసంవర్ధక శాఖ అధికారులదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు నగరంలో ఏయే పోలీస్ స్టేషన్లలో గోవుల అక్రమ రవాణాపై ఎన్ని కేసులు నమోదు చేశారు?, పట్టుకున్న ఆవులను ఏ గోశాలకు అప్పగించారు?, అక్కడ వాటి పరిస్థితి ఏమిటనే దానిపై సీపీ శంఖబ్రత బాగ్చి ఆరా తీస్తే గోవధ నెట్‌వర్క్ బయటపడుతుందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు.

చూసీచూడనట్టు, పంచాయతీల్లో కనికట్టు!

... 5వ పేజీ తరువాయి

కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తాజాగా ఆదేశించారు. ఇదే పంచాయతీలో మరోచోట 10 వేల చ.అ.విస్తీర్ణంలో నిర్మించిన శీతల గిడ్డంగి యజమాని ఇప్పటివరకూ రూ.25 వేలు పన్ను చెల్లిస్తుండగా, ప్రస్తుత ఏడాదిలో రూ.90 వేలకు పెంచారు. ఈ గిడ్డంగి యజమాని వైసీపీ నాయకులకు సన్నిహితంగా ఉండడంతో గతంలో పన్ను నామమాత్రంగా విధించేలా కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చారు. రామవరం పంచాయతీలో శీతల పానీయాలు నిల్వ చేసే గోదాముకు నామమాత్రం పన్ను తప్ప ఎక్కువ వేయొద్దని కూటమి నేత ఒకరు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇలా వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు నడుస్తున్న భవనాలు, కల్యాణ మండపాల నుంచి నిబంధనల మేర పన్నులు రావడం లేదు. దీనివల్ల ఆయా పంచాయతీలు భారీగా ఆదాయం కోల్పోతున్నాయని ఆనందపురం మండలానికి చెందిన సర్పంచ్ ఒకరు వాపోయారు. ఉన్నత స్థాయిలో నాయకులు ఫోన్‌లు చేసి ఒత్తిడి తీసుకురావడం, ఇంకా వినకపోతే బెదిరింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయం విషయంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జోక్యం చేసుకుని ఒక విధానం అమలుచేయాలని కోరారు. కాగా జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి పన్నుల వసూళ్లపై నిబంధనలు పాటించాలని కార్యదర్శులను ఆదేశించామని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తెలిపారు. గత ఏడాది కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి రూ.1.5 కోట్లు మేరు అధికంగా వచ్చినట్టు చెప్పారు. పది వేల చ.అ. విస్తీర్ణంలో ఉన్న వాటి నుంచి పన్నుల వసూళ్ల విషయంలో నిబంధనలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ఖాళీగానే డీఆర్వో, ఆర్డీవో పోస్టులు!

... 5వ పేజీ తరువాయి

నిర్వహణకు ఏర్పాట్లు వంటివి కలెక్టర్/జేసీకి తోడుగా డీఆర్వో పర్యవేక్షిస్తారు. సదస్సుల నిర్వహణ, ప్రముఖులకు వసతి తదితర ఏర్పాట్ల కోసం కలెక్టరేట్ ఉద్యోగులు/సెక్షన్ సూపరింటెండెంట్లు ఎప్పటికప్పుడు డీఆర్వోతో చర్చిస్తారు. అనంతరం ఆయన కలెక్టర్/జేసీతో చర్చిస్తుంటారు. అయితే మొన్న భాగస్వామ్య సదస్సుకు సంబంధించి అనేక అంశాలపై ఇన్‌చార్జి డీఆర్వో బాధ్యతలు నిర్వర్తించిన జేసీతో నేరుగా చర్చించే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జేసీ ఐఏఎస్ అధికారి కావడంతో డీఆర్వో వద్ద ఉన్న చనువు ఉండదు. ఏదైనా జేసీ సీసీ ద్వారా సమాచారం చేరవేయాల్సి ఉంటుంది. భాగస్వామ్య సదస్సు సమయంలో కీలక అధికారులు లేని వెలితి కనిపించింది. ఈ విషయం జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి నివేదించినా ఇంతవరకు కొత్తవారిని నియమించలేదు. డీఆర్వోగా సీనియర్ ఎస్డీసీలలో ఒకరిని నియమించినా కొంతవరకు ఉద్యోగులకు వెసులుబాటు కలుగుతుంది. ఇదిలావుండగా విశాఖ ఆర్డీవోగా రావడానికి శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన సూర్యకళ యత్నించారని ప్రచారం సాగుతుంది. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల ద్వారా ఆమె ప్రయత్నించగా కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేశారని రెవెన్యూ వర్గాల్లో చర్చ సాగుతుంది. చివరకు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే అభియోగంతో ఆమెను ఏసీబీ అరెస్టు చేసింది. మరో వివాదాస్పద అధికారి విశాఖ ఆర్డీవోగా రావడానికి యత్నిస్తున్నారని, కూటమి నేతలు కొందరు సిఫారసు చేశారని చెబుతున్నారు. ఎంతో కీలకమైన విశాఖ ఆర్డీవోగా మంచి ట్రాక్ రికార్డు ఉన్న అధికారిని నియమించాలని ఉద్యోగులు కోరుతున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి ఏర్పాట్లకు డీఆర్వో, ఆర్డీవో స్థాయి అధికారుల సేవలు అవసరం కావడంతో ప్రభుత్వం వెంటనే ఆ రెండు పోస్టులను భర్తీచేయాలని కోరుతున్నారు.

10వ వార్డులో యూజీడీ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, కార్పొరేటర్ రామలక్ష్మీరాజశేఖర్

ఆరిలోవ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీకి చెందిన 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిలరామలక్ష్మీరాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో గల ఇందిరానగర్ యూజీడీ పనులకు జీవీఎంసీ రూ.34.6 లక్షల నిధులు కేటాయించిందని తెలిపారు.ఈ పనులు త్వరతిగతిని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో 10వ వార్డు టీడీపీ కార్యదర్శి వెంకటరావు, క్లస్టర్ ఇన్‌చార్జి రాజేష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కెరీర్ ప్లానింగ్‌తోనే ఉజ్వల భవిష్యత్తు

» ఏయూ వీసీ రాజశేఖర్



బోటనీ వర్క్‌షాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచే విద్యార్థులు కెరీర్ ప్లాన్ చేసుకోవాలని ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు రెండేళ్ల కాలాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరికులమ్ తెలుసుకోవడం, లభించే జ్ఞానం, ఫలితాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. హాస్టల్ మెస్‌ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని, వివిధ కమిటీల్లో చురుకైన భూమిక వహించాలని సూచించారు. విద్యార్థులను క్రీడా సాంస్కృతిక అంశాల్లో భాగం చేసేలా స్టూడెంట్ వెల్ఫేర్ కౌన్సిల్, వసతుల కల్పన దిశగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశామని, వాటితో కలిసి పని చేయాలని సూచించారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించాలన్నారు. అభ్యసనం నిరంతర ప్రక్రియని, పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు వర్తమాన శాస్త్ర సంబంధిత అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, విద్యార్థులు ఆలోచనలను పంచుకున్నారు.

టేబుల్ అజెండాలో ముఖ్యమైన అంశాలా?

» కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమైన అంశాన్ని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండాగా చేర్చడం అభ్యంతకరమైన విషయమని 22వ వార్డు కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అత్యంత ముఖ్యమైన అంశాన్ని అత్యవసరంగా టేబుల్ అజెండాలో 42వ అంశంగా చేర్చడంపై అనేక అనుమానాలు ఉన్నాయని సందేహం వ్యక్తం చేశారు. అత్యవసర అంశంగా చేర్చిన దానికి సంబంధించి జీవీఎంసీ రిమార్కులు లేకుండా భూమి బదలాయింపు విషయంపై రెవెన్యూ శాఖ అభిప్రాయాన్ని కౌన్సిల్ సమావేశంలో హడావిడిగా తీసుకురావడంపై ఆయన తన అసమ్మతి తెలిపారు. భూమిలో అనధికార ఆక్రమణదారులు వారి వివరాలు రికార్డుల్లో లేనపుడు గ్రామసభలో గుర్తించామని చెప్పడం ఎంతమాత్రం సబబు కాదన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సమావేశంలో చర్చ జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కడు రమ్యంగా కూచిపూడి నృత్యప్రదర్శనలు



ప్రదర్శన ఇస్తున్న కళాకారిణి

మద్దిలపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన నాట్య సన్నిధాలయ హేరంబా డ్యాన్స్ ఫెస్టివల్-25లో ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. గురు హరే రామమూర్తి శిష్యురాలు సన్నిధా రాజ సాగి, ఉన్ని కృష్ణన్ శిష్యురాలు మీరున్నా లేని శివకుమార్, మృదుల శివకుమార్‌ల నృత్యాలు రక్తికట్టించాయి. హరిని భూపతిరాజు శ్రీసాయి వెంకటగంగాధర్, లక్ష్మీ వెంపటమ్మ కూచిపూడి నృత్యాలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పారిశ్రామికవేత్త జీఎస్ రాజు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించి మనదేశ సంస్కృతీసంప్రదాయాలు పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు ఎంఎస్ రాజు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ గురుహరి రామమూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రతిభ అభినందనీయం

» రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు



బొప్పరాజుతో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల్లో విశాఖ జిల్లా ఉద్యోగులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో 37 పాయింట్లతో రెండోస్థానంలో నిలవడం సంతోషంగా ఉందని రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ విజయంలో భాగస్వామ్యులైన అందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో శనివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, విధి నిర్వహణలో ఐకమత్యంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉమ్మడి హక్కుల సాధనకు సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు వచ్చే ఏడాది ఫిబ్రవరి ఐదోతేదీన రాష్ట్ర జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అమరావతి జేఏసీ జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఏ త్రినాథరావు, కార్యదర్శి పేర్ల శ్యాంప్రసాద్, వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మిరెడ్డి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పాలనాధికారి బీవీ రాణి, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపంలో దేవస్థానం క్యాలెండర్లు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన డైరీలు, క్యాలెండర్లు ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణమండపం వద్ద లభ్యమవుతున్నాయని దేవస్థానం మేనేజర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఏడాదికి చెందిన నూతన డైరీలు పెద్దవి, చిన్నవి, పన్నెండు పేజీల దేవస్థానం క్యాలెండరు, టేబుల్ టాప్ క్యాలెండర్, తెలుగు పంచాంగాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విక్రయదారులు నేరుగా వచ్చి, కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాల అందజేత



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, టీడీపీ యువనేత ప్రతాపరుద్ర

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు సంబంధించిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఆయా దరఖాస్తుదారులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఎంవీపీలోని ఎమ్మెల్యే తన కార్యాలయంలో శనివారం మంజూరు పత్రాలను అందజేశారు. ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ ప్రాంతానికి చెందిన బొత్స శ్యామ్‌కుమార్‌కు రూ.66,901లు, ఆరిలోవ చివరి బస్టాప్ ప్రాంతానికి చెందిన బేత లలితకు రూ.2,36,267లు, ఆరిలోవ అయిదో సెక్టర్‌కు చెందిన దారపురెడ్డి శ్రీధర్‌కు రూ.1,38,240లు,ధారపాలేనికి చెందిన పత్తిపాటి పెద్దిరాజుకు రూ.1,36,136లు మంజూరయ్యాయి. కార్యక్రమంలో టీడీపీ యువనేత వెలగపూడి ప్రతాప్ రుద్ర, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణ దరఖాస్తుకు 25 వరకు గడువు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్‌లో విశాఖ జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. డిగ్రీ పూర్తి చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్ష మించకుండా ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పది, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్, పాన్ తదితర జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఆరో సెక్టరులో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు : 9492569177లో సంప్రదించాలని కోరారు.

సింహాద్రిపురంలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వెంకోజీపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డు సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఇతర వార్డు నాయకులు, జేడీఎస్ హాస్పిటల్ (ఏఎంజీ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బీపీ, షుగర్, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు రాయితీ కల్పిస్తూ కార్డులను ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, బోర ధనరెడ్డి, టీడీపీ 15వ వార్డు ఉపాధ్యక్షుడు బోను సూరిబాబు, స్థానిక నేతలు కె.మహేశ్, పెంటకోట ప్రకాష్, రాము, గౌరీ శంకర్, కర్రి రవి, సన్యాసమ్మ, కౌసల్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

ఆరిలోవ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డులోని సంజయ్ గాంధీ కాలనీలో వెలసిన పోలమాంబఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి శబరి పీఠంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,టీడీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ అన్న ప్రసాదాన్ని అయ్యప్ప మాలధారులతో పాటు భవానీమాలధారులు కూడా స్వీకరించాలని ఆయన కోరారు. ఈ నెల 24న పీఠం ప్రాంగణంలో అంబలం పూజ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కోడిబోయిన అప్పలరాజు, సీతారం స్వామి, బోనరి దిలిస్మా పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని నగర శాఖ గ్రంథాలయానికి సత్యసాయిబాబా భక్తులు బి.ఆనందరావు, పైడిరాజు కొన్ని పుస్తకాలను బహుమతిగా అందించారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు ఇతరత్రా ఏమైనా అవసరమైతే అందజేయడానికిసిద్ధంగా ఉన్నామని దాతలు హామీ ఇచ్చారు. దాతలకు గ్రంథాలయాధికారి ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

సినిమా గైడ్

- ● **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి.గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య(గోపాల పట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- ● **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- ● **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- ● **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- ● **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- ● **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- ● **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- ● **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్యకిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 52, వంకాయలు (తెలుపు) 60, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 58, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 28, క్యారెట్ 56, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90,అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 36, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరుచిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	98
లైవ్ ధర	118
విత్ స్కిన్	206
స్కిన్‌లెస్	216

బీచ్ రోడ్డులో 'ఆంధ్ర కింగ్ తాలూకా' సందడి

» ఉత్సాహంగా మ్యూజికల్ కన్సర్ట్ » ఆకట్టుకునేలా చిత్రంలోని గీతాల ఆలాపన » పాట పాడి అలరించిన హీరో రామ్



వేదికపై హీరో రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే, నటుడు ఉపేంద్ర చిత్రంలోని ఇతర తారాగణం, వేదికపై రాష్ట్ర హోం మంత్రి వి.అనిత



'పడు పడు.. లేచి నిలబడు..' అంటూ స్టెప్పులతో ప్రేక్షకులను అలరించిన హీరో రామ్

బీచ్ రోడ్డు, నవంబరు 22, (ఆంధ్రజ్యోతి) : సాగర తీరంలో సినీ తారలు తళుక్కుమన్నారు. శనివారం ఆర్కేబీచ్ వద్ద 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా సందడి నెలకొంది. కార్యక్రమంలో ఎనర్జిస్టిక్ స్టార్ హీరో రామ్ పోతినేని ప్రధానపాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' మ్యూజికల్ కన్సర్ట్‌ను శనివారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సుమ యాంకరింగ్‌తో ఆటపాటలతో ఆహూతులను రంజింపజేశారు. పలు కళాకారులు తమ ఆటపాటలతో సాగర తీరం హోరెత్తింది. కార్యక్రమం వీక్షించేందుకు వేలాదిమంది రాకతో సముద్ర తీరం కోలాహలంగా మారింది. 'చిన్ని గుండెలో... చిన్ని ఆశతో..' అనే పాట కుర్రకారును అలరించింది. సాయంత్రం యువత నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డ్యాన్స్‌లు ఉర్రూతలూగించాయి. 'రంగురంగు తారలు... తొంగితొంగి చూస్తున్నాయి ఇలా..' అనే పాటతో తీరప్రాంతం మారుమోగింది. హీరో రామ్ తనదైన స్టైల్‌లో యాక్షన్, డ్యాన్స్, డైలాగ్స్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు ఉపేంద్ర ఒకకీలకపాత్రలో నటించడంపై విశేషం. ఈ సందర్భంగా హీరో రామ్ మాట్లాడుతూ విశాఖ బీచ్ అందాలు ఎంతో బాగున్నాయన్నారు. కొత్త తారలను ఆదరించడంలో విశాఖ ప్రేక్షకులు ముందు ఉంటున్నారన్నారు. ఇక్కడ షూటింగ్‌లు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ 'ఐ లవ్ యూ విశాఖ... ఐ లవ్ యూ విశాఖ పీపుల్' అంటూ విశాఖపై తన ఇష్టాన్ని ప్రకటించారు.

కాగా, ఈ సందర్భంగా ఈ చిత్ర కథానాయకుడు రామ్ ఈ చిత్రం కోసం తాను రాసిన 'పడు పడు లేచి నిలబడు..' అనే గీతాన్ని వేదికపై ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్ర నవంబరు 27న థియేటర్లలో విడుదల కానుంది.

GENERAL PUBLIC NOTICE ABOUT LOSS OF ORIGINAL SALE DEED CALLING OBJECTIONS

One of my clients 1) **VISHAL RANA (Aadhar No.716317837074) S/o Ramashray 2) SAUDAGAR RANA (Aadhar No. 339054048411)** S/o Ramashray Rana, both are residents of D.No.16-197, Varahagiri Colony, Near Sangam Office, Saligramapuram, Visakhapatnam-24 have **lost their one of the link document bearing Original Regd. Sale Deed No.2196/2013, dated 4-6-2013 in favor of Pillala Rama Mohan Rao S/o late Suryanarayana executed by Ganesh Township (P) Ltd.** in respect of the schedule mentioning property during travel on Bheemili Beach road on **13-11-2025** and the same was lodged before SHO, Bheemunipatnam Police Station on 18-11-2025 for its traceable and as such general public are hereby called upon if any one found the above missing original sale deed may intimate to the undersigned within seven days from the date of receipt of this publication else the same will be intimated to the SHO, Bheemunipatnam Police for obtaining the necessary certificate from them to enable my clients to proceed further in this regard by calling objections from general public including the Vendors, banks, financial institutions, GVMC and VUDA area having any objections including court attachments, court litigations, mortgage, lien and charges in respect of loss of **Regd. Sale Deed No. 2196/2013** in respect of schedule property, failing which my clients will treat it as no objections or claims from general public in availing loan from the financial institutions with the certified copy of the same and subsequent objections cannot be looked in to and it were not binding on my clients.

SCHEDULE

Visakhapatnam District, Bheemunipatnam Joint Sub-Registry, Bheemunipatnam Revenue Mandalam, Chepelauppada Village and Kapuluppada Village and K.Nagaram Palem Grampanchayat, VUDA approved layout, SIndhunagar, **Plot No.97 vacant site in Survey No.280/1 of Kapuluuppada and Survey No.28/1 of Chepalauppada Village** measuring in an extent of 333.33 Sq. Yrds. Or 278.69 Sq. Mtrs. vide L.P.No.9/2013 approved by Vice Chairman, Visakhapatnam Urban Development Authority, Visakhapatnam and bounded by :- **EAST:** Dry land of others - 40 feet, **SOUTH:** Plot No. 96 - 75 feet, **WEST:** 40 feet Road - 40 feet, **NORTH:** Plot No.98 - 75 feet

M. PADMAKARA KUMAR, Advocate
Flat No.2, 1st Floor, D.No.50-77-19/4, Sri Krishna Plaza, Seethammapeta, Visakhapatnam-16, Ph. 9059661155, 9848429703

यूनियन बैंक Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్
జడ్జి కోర్టు ఎదురుగా, జగదాంబ, విశాఖపట్నం. ఫోన్ : 93249 01582

బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం

నెం	రిజిస్ట్రేషన్ నెంబరు	కంపెనీ	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1.	AP 39 QF 1557	Maruti Swift ZXI+ 1.2L AGS - SRA4DZ200	2022	4,87,000/-	48,700/-

ఋణగ్రహీత : శ్రీ గుర్రాల రవి కుమార్, తండ్రి : జి. అప్పల స్వామి, బకాయి: రూ. 9,99,870/- + ఇతర ఛార్జీలు

1) వాహనం తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 97032 33321.
2) ధరావత్తు సొమ్మును NEFT ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్,అకౌంట్ నెం. 015821980050000, IFSC Code: UBIN0901580 కు చెల్లించవలెను.
3) వేలం జరుగు ప్రదేశం: విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్, వేలం తేదీ: 03.12.2025, మధ్యాహ్నం 12.00 గం॥లకు
4) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
5) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో విక్రయించబడును.
6) వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

తేదీ: 21-11-2025 నం/- అధీకృత అధికారి

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం

పబ్లిక్ నోటీసు

ఆర్‌సి నం 2609/2014/ACP-II, తేది 22-11-2025

ఈ పబ్లిక్ నోటీసు ద్వారా ప్రజలందరికీ ఇందుమూలంగా తెలియజేయునదేమనగా ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి మహానగరపాలక సంస్థకు లేఅవుట్ L.P No 24/1994 ద్వారా సంక్రమించినది మరియు 2006 సంవత్సరంలో మధురవాడ గ్రామం విలీనమైనప్పటి నుంచి GVMC ఆధీనంలో ఉండి పబ్లిక్ ఓపెన్ స్పేస్‌గా నిర్దేశించబడినది. ఈ స్థలం విషయంలో గౌరవనీయ హైకోర్టు నందు పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యం దృష్ట్యా, ఇందు పేర్కొన్న ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు, క్లెయిమ్‌లు చట్టబద్ధంగా చెల్లవు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూల్: విశాఖపట్నం (గ్రామీణ) మండలం, మధురవాడ(వి)లోని సర్వే నెం. 281(P)లో గల 3638 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం లేఅవుట్ L.P. నెం. 24/94లో కేటాయించబడిన Public Open Space ఈ క్రింద తెలిపిన సరిహద్దులలో ఉన్నది.

తూర్పు: మిథిలాపురి లేఅవుట్లో వుడా లేఅవుట్ ఖాళీ స్థలం; **పశ్చిమం:** 33 అడుగుల లేఅవుట్ రోడ్డు; **ఉత్తరం:** 33 అడుగుల లేఅవుట్ రోడ్డు; **దక్షిణం:** ఎస్ఎస్ ఇగ్నేష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్.

ఇట్లు... **కమీషనర్,**
మహానగర పాలక సంస్థ, విశాఖపట్నం

SHRIRAM Finance | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, డి.నెం.14-1-1/2బి, 2వ ఫ్లోర్, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం - 530002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : ద్వారకా నగర్

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, **తేదీ.09-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద తన రిజిష్టర్డు ఆఫీసును మరియు **శాఖా కార్యాలయాన్ని ద్వారకా నగర్** వద్ద కలిగి, నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లు/ దిగువ తెలుపబడినవారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదార్లు/తనఖా రుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిపిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	ఎన్‌పిఎ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
Loan A/c No.: NRTFVIZ10E00067 1. **ఇర్రిపోతుల ఉమా శంకరరావు**, తండ్రి : మాధవరావు, నివాసం: ఇ.నెం. 46-11-15/1, రామాలయం వీధి, దొండపర్తి, విశాఖపట్నం - 530001 (**ఋణగ్రహీత**). 2. **ఇర్రిపోతుల శ్రీదేవి**, భర్త : ఉమా శంకరరావు, నివాసం: ఇ.నెం. 46-11-15/1, రామాలయం వీధి, దొండపర్తి, విశాఖపట్నం - 530001 (**సహ-ఋణగ్రహీత**). 3. **గంట్యాడ గురుమూర్తి**, తండ్రి : లక్ష్మయ్య, నివాసం: డి.నెం. 46-9-39/1, హరిజన వీధి, దొండపర్తి, విశాఖపట్నం - 530001 (**హామీదారు**).	30.06.2011 / రూ. 9,00,000/-	21.10.2025 / రూ.26,85,552/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.2314/2010 ప్రకారం ఇర్రిపోతుల ఉమా శంకరరావు గారికి చెందినది: విశాఖపట్నం, ద్వారకా నగర్ ఎస్ఆర్ఓ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, దొండపర్తి గ్రామం, సీరపువారి వీధి వద్ద టి.ఎస్.నెం.587, బ్లాక్ నెం.22, అసెస్మెంట్ నెం.54607ఏ, డి.నెం.46-20-79/ఏ లోని 30.20 చ॥గ॥ల స్థల విస్తీర్ణంతో మొదటి అంతస్తు నందు 272 చ॥అ॥లు మరియు 2వ అంతస్తు నందు 272 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : డి.నెం.46-11-48/1తో గల ఎస్. జయలక్ష్మి గారి టెర్రాస్డ్ భవనం, **దక్షిణం** : డి.నెం.46-20-80/1తో గల పి. అచ్చన్న రెడ్డి గారి టెర్రాస్డ్ భవనం, **పడమర** : డి.నెం.46-20-78తో గల ఎస్. వెంకట రెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం** : 20' వెడల్పు రోడ్డు.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి గ్యారంటార్ల (వర్తించినచోట)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ రుణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : ద్వారకా నగర్, తేది : 21.10.2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, డి.నెం.14-1-1/2బి, 2వ ఫ్లోర్, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం - 530002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : గాజువాక

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, **తేదీ.09-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద తన రిజిష్టర్డు ఆఫీసును మరియు **శాఖా కార్యాలయాన్ని గాజువాక** వద్ద కలిగి, నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లు/ దిగువ తెలుపబడినవారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదార్లు/తనఖా రుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిపిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	ఎన్‌పిఎ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
Loan A/c No.: GJWKATF1311210001 1. **కురూప్ చంద్ర శేఖర్ నారాయణ**, తండ్రి : నారాయణ, నివాసం : 145, డి.నెం. 69-18, హెచ్‌బి కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044 (**ఋణగ్రహీత**). 2. **బిందు చంద్రశేఖర్ కురూప్**, భర్త : చంద్రశేఖర్ కురూప్, నివాసం : 145, డి.నెం. 69-18, హెచ్‌బి కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044 (**సహ-ఋణగ్రహీత**). 3. ఎస్. సూర్య నారాయణ రెడ్డి, తండ్రి : నర్సి రెడ్డి, నివాసం : ఫ్లాట్ నెం.బి2, డి.నెం.24-111-43/2, జయంతి ఎమరాల్డ్, టింపనీ స్కూల్ దగ్గర, చినగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం (**హామీదారు**).	31.07.2014 / రూ. 10,00,000/-	17.10.2025 / రూ.50,85,210/- (అక్షరాల యాభై లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.2008/2013 ప్రకారం బిందు చంద్ర శేఖర్ కురూప్ గారికి చెందినది: విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ మండలం & సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెద గంట్యాడ గ్రామ ఖాతాలో సర్వే నెం.లు 102 & 103, ప్లాట్ నెం.ఎమ్‌ఐజి-2ఎ-15 లోని 200 చ॥గ॥లు లేదా 167.226 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో 600 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, అసెస్మెంట్ నెం.520100/1088034007, డి.నెం.18-68-8తో గల ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.ఎమ్‌ఐజి-2ఎ-14 - 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం** : 30' వెడల్పు రోడ్డు - 60 అ॥లు లేదా 18.28 మీ॥లు, **పడమర** : 30' వెడల్పు రోడ్డు - 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **ఉత్తరం** : ప్లాట్ నెం. ఎమ్‌ఐజి-2ఎ-16- 60 అ॥లు లేదా 18.28 మీ॥లు.,

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి గ్యారంటార్ల (వర్తించినచోట)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ రుణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : గాజువాక, తేది : 17.10.2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

24న సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష

కంచరపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హెచ్ఆర్ పాలసీ అమలు, ఎంటీఎస్ వర్తింపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లతో ఈ నెల 24న పోరాట దీక్షకు సన్నద్ధమవుతున్నారు. ఏడేళ్లుగా ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. వినతులపై ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 24న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు, డిసెంబరు 10న చలో ఎస్పీడీ కార్యాలయానికి సిద్ధమవుతున్నారు. అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

అక్కయ్యపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బానాల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అబిద్‌నగర్ పార్కు వద్ద శనివారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఖాన్, రామకృష్ణ, శ్రీనివాస్, వెంకట్, బషీర్ పాల్గొన్నారు.

51వ వార్డులో పారిశుధ్యం అధ్వానం

» కాలువల్లో పేరుకుపోయిన చెత్త
» రహదారిపైకి చేరిన మురుగునీరు
» దుర్గంధంతో స్థానికులకు ఇక్కట్లు

మాధవధార, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ముఖ్యంగా 51వ వార్డులో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పారిశుధ్య నిర్వహణను వార్డు శానిటరీ సిబ్బంది గాలికొదిలేసి సేదతీరుతున్నారు. కాలువలు నిండి పోయి మురుగునీరు రోడ్లమీదకు చేరుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధుల్లో డంపర్‌బిన్లు చెత్తతో నిండిపోతున్నా తరలించే నాథుడే కనిపించడంలేదు. దీంతో దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు.

జీవీఎంసీ 51వ వార్డు పరిధిలోకి వచ్చే హైవే రోడ్డు రాజీవ్‌నగర్, రామన్నకాలనీల వద్ద గెడ్డల నుంచి కాలువలు నేరుగా ఎప్పటికప్పుడు నిండి పోయి జాతీయ రహదారి సర్వీసు రోడ్డును ముంచెత్తుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలు సాగించలేక చోదకులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కాలువలకు మరమ్మతులు చేస్తూ, గెడ్డల పూడికలు తీస్తున్నా మురుగునీరు రోడ్లపైనే దర్శనమిస్తోంది. స్మార్ట్ సిటీగా చూపించడానికి అధికారులు ఎంతగా ప్రయత్నిస్తున్నా, శానిటరీ ఇన్‌స్పెక్టరు, సెక్రటరీల ఉదాశీన వైఖరి, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి హైవే దారులు, కాలనీరోడ్లు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కాలువలో పేరుకుపోయిన చెత్త


రహదారిపైకి చేరిన మురుగునీరు

రూ.7 కోట్లతో కన్యకాపరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణం

మహారాణిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ కురుపాం మార్కెట్ వద్ద గల కన్యాకా పరమేశ్వరి ఆలయాన్ని పునర్నిర్మిస్తామని కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్ తెలిపారు. వన్‌టౌన్ రోడ్డు విస్తరణలో ఆలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం తొలగించారని, దీంతో పునర్నిర్మాణం చేపట్టాలని కమిటీ నిర్ణయించిందన్నారు. దీనికి సుమారు రూ.7 కోట్లు వెచ్చించాలని తీర్మానించామన్నారు. ప్రముఖులు పైడా కృష్ణప్రసాద్, కంకటాల మల్లిక్ ఆధ్వర్యంలో శనివారం పనులకు శ్రీకారం చుట్టారు. అర్చకులు, వేద పండితులతో ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా విఘ్నేశ్వరుని పూజ, మండపారాధన, కలశారాధన, త్రిశూల పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, అమ్మవారి విగ్రహారాధన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం బాలాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, హోమం, తదితర క్రతువులు నిర్వహించనున్నారు.

కేజీహెచ్‌లో 'సుభోజనం'

మహారాణిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శాంతి, ప్రేమ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు సత్యసాయి బాబా అని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అన్నారు. సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా శనివారం పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీహెచ్‌లో సుభోజనం నిర్వహించారు. ఈ ప్రతిఒక్కరూ సత్యసాయిని ఆదర్శం గా తీసుకొని ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా ఫౌండేషన్ అధ్యక్షుడు రమేశ్, ఆర్ఎంవో డాక్టర్ బంగారయ్య, సభ్యులు బి.వెంకటలక్ష్మి, ఆర్.భారతి, భాస్కర్, జి.రమేశ్, దేముడుబాబు, పి.శ్రీదేవి, లక్ష్మి, శ్యామల, ఆలీ, వెంకట్, తాతారావు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ అమలుపై హర్షం

డాబాగార్డెన్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత కార్మిక చట్టాలను సవరించి నాలుగు చట్టాలుగా అమల్లోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సీనియర్ కార్మిక నాయకుడు వీవీ వామనరావు అన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ ఆలోచన కార్మిక లోకానికి మంచి చేస్తుందన్నారు. ఉద్యోగులందరికీ నియామక పత్రాలు తప్పనిసరి చేయడం, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సహా ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా, కనీస వేతనాన్ని చట్టబద్ధమైన హక్కుగా నిర్ణయించడం ముదావహమన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర స్విమ్మింగ్ సంఘం చైర్మన్ కొంగర రవికాంత్, అధ్యక్షుడు ఎం.ఓబుల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ వెంకటరామ్, జిల్లా సంఘం ప్రతినిధులు, కోచ్‌లు పాల్గొన్నారు.

'మై రెస్టారెంట్'లో నిల్వ ఆహారం

... 5వ పేజీ తరువాయి

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు మాట్లాడుతూ రెస్టారెంట్‌లో సుమారు 30 కిలోల ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి వినియోగదారులకు వేడి చేసి వడ్డిస్తున్నట్టు గుర్తించామన్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. నగర పరిధిలోని అనేక హోటళ్లలో ఇదే తరహాలో నిల్వ ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని, కాబట్టి వినియోగదారులు హైజీన్ ఫుడ్ ఇస్తున్నదీ లేనిదీ చూసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

సందడిగా మాతృమూర్తుల సమ్మేళనం

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మాతృమూర్తుల సమ్మేళనాన్ని ద్వారకానగర్ టీవీఎస్ రావు శ్రీకృష్ణా విద్యామందిర్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. డాక్టర్ ధరణిప్రియ, డాక్టర్ పేకే జయలక్ష్మి, లింగం ఉజ్వల, అంజలి ప్రసాద్, హెచ్ఎం నర్మద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సప్తశక్తి సంఘంలో మహిళా ప్రబోధనపై ఉపన్యాసించారు. 'కుటుంబ ప్రబోధం'పై జయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్రను విశదీకరించారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి సందర్భంగా మహిళల గొప్పతనం, సామర్థ్యాన్ని డాక్టర్ ధరణి ప్రియ తెలిపారు. పలువురు మాతృమూర్తులను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులు

'కథా మందారం మధ్యతరగతి మందహాసం'

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రచయిత బెహరా వెంకట సుబ్బారావు రాసిన సర్వసభ్య రచనల సంపుటి 'మధ్య తరగతి మందహాసం' పుస్తక పరిచయ సభను శనివారం పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ఏపీ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ పుస్తకంలో మానవతా విలువలు గల కథలు ఉన్నాయన్నారు. 30 ఏళ్ల తరువాత పుస్తక రూపంలోకి తేవడం ముదావహమన్నారు. సుబ్బారావు కుమారుడు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పుస్తకాన్ని విజయనగరంలో ఆవిష్కరించామని, ఇక్కడ పరిచయం చేస్తున్నామన్నారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, సాహితీవేత్త డాక్టర్ డీవీ సూర్యారావు, జయంతి ప్రకాశ్‌శర్మ, సాహితీవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న అతిథులు, నిర్వాహకులు

కిరండూల్ పాసింజర్ దంతెవాడ వరకే

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక కారణాల దృష్ట్యా విశాఖ-కిరండూల్ మధ్య నడిచే పాసింజర్ రైళ్ల సర్వీసుల గమ్యాలను కుదించారు. విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈనెల 23 నుంచి 28 వరకు దంతెవాడ వరకు, తిరుగు ప్రయాణంలోని 24 నుంచి 29 వరకు దంతెవాడ నుంచి విశాఖ చేరుకుంటుంది. దంతెవాడ, కిరండూల్ మధ్య రాకపోకలను రద్దుచేశారు.

నేడు వాకర్స్ క్లబ్‌లో ఉచిత వైద్య శిబిరం

మురళీనగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ వాకర్స్ క్లబ్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రుల సౌజన్యంతో కిడ్నీ, కంటి పరీక్షలు చేస్తారన్నారు. వాకర్స్ క్లబ్ కళా ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

» ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్‌రాజు స్పష్టం చేశారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో గల బీజేపీ కార్యాలయంలో శనివారం ప్రజావేదిక, ప్రజా దర్బార్ నిర్వహించారు. పలువురు తమ సమస్యలను వివరించి, వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి రెండు, పబ్లిక్ వర్క్స్ విభాగంలో మూడు సమస్యలు, పారిశుధ్యం, విద్యుత్, రైతుబజార్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు, వీఎంఆర్డీఏ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. క్షత్రివారి బ్రిడ్జికి ర్యాంప్ నిర్మించాలని వార్డు టీడీపీ అధ్యక్షురాలు బొడ్డేటి శ్రీదేవీమోహనరావు వినతి పత్రం ఇచ్చారు. ఆమె వెంట కన్నబాబు తదితరులున్నారు.


వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా సంజీవయ్య

» ఐజీ కార్యాలయం నుంచి బదిలీ

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్ సంజీవయ్యను విజయవాడ ఐజీ కార్యాలయం నుంచి అనకాపల్లి జిల్లా మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. ఆయన జోన్-1 అంటే ఉత్తరాంధ్రాకు చెందిన అధికారి. గతంలో మధురవాడ, భీమిలి కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. భీమిలిలో ఉన్నప్పుడు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఏసీబీ కేసు నమోదైంది. అది విచారణలో ఉంది. ఆ తరువాత ఆయన విజయవాడలోని ఐజీ కార్యాలయానికి వెళ్లిపోయారు. వైసీపీ హయాంలో రిజిస్ట్రేషన్ శాఖకు ఐజీగా ఒకరు డిప్యుటేషన్‌పై వెళ్లారు. ఆయన దగ్గర చేరి, ఎక్కడెక్కడి నుంచి ఎలా వసూళ్లు చేయవచ్చునో వివరించి, ఆ బాటలోకి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో ఐజీ కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్ కోసం సంజీవయ్య విశాఖపట్నం నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూటమి ప్రభుత్వం వచ్చాక విచారణ చేసింది. ఆ ఐజీ వెనక్కి వెళ్లిపోయారు. మరో ఐజీ వచ్చారు. అప్పుడు కూడా సంజీవయ్య కొన్నాళ్లు తన హవా నడిపించారు. స్వామి కార్యం, స్వకార్యం పూర్తి చేసుకుంటున్నారని తెలిసి పక్కనపెట్టారు. కొద్దినెలల క్రితం కొత్త ఐజీ బాధ్యతలు తీసుకున్నారు. సంజీవయ్యతో జాగ్రత్తగా ఉండాలని కొందరు సూచించడంతో దూరం పెట్టారు. రెండు రోజుల క్రితం అక్కడి నుంచి మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి జిల్లాలో మాడుగుల పెద్దగా ఆదాయం ఉండని ప్రాంతం. అక్కడ పనిచేసే సబ్ రిజిస్ట్రార్ మొన్న జూన్‌లో పదవీ విరమణ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌తోనే నడిపిస్తున్నారు. ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో సంజీవయ్యను నియమించారు. సోమవారం బాధ్యతలు చేపడతారని తెలిసింది. ఐటీవల విశాఖలో డీఐజీ కార్యాలయానికి వచ్చి మాడుగుల కాకుండా మరేదైనా పోస్టింగ్ కోసం యత్నించి విఫలమైనట్టు సమాచారం.

చూసీచూడనట్టు, పంచాయతీల్లో కనికట్టు!

... 5వ పేజీ తరువాయి

కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తాజాగా ఆదేశించారు. ఇదే పంచాయతీలో మరోచోట 10 వేల చ.అ.విస్తీర్ణంలో నిర్మించిన శీతల గిడ్డంగి యజమాని ఇప్పటివరకూ రూ.25 వేలు పన్ను చెల్లిస్తుండగా, ప్రస్తుత ఏడాదిలో రూ.90 వేలకు పెంచారు. ఈ గిడ్డంగి యజమాని వైసీపీ నాయకులకు సన్నిహితంగా ఉండడంతో గతంలో పన్ను నామమాత్రంగా విధించేలా కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చారు. రామవరం పంచాయతీలో శీతల పానీయాలు నిల్వ చేసే గోదాముకు నామమాత్రం పన్ను తప్ప ఎక్కువ వేయొద్దని కూటమి నేత ఒకరు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇలా వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు నడుస్తున్న భవనాలు, కల్యాణ మండపాల నుంచి నిబంధనల మేర పన్నులు రావడం లేదు. దీనివల్ల ఆయా పంచాయతీలు భారీగా ఆదాయం కోల్పోతున్నాయని ఆనందపురం మండలానికి చెందిన సర్పంచ్ ఒకరు వాపోయారు. ఉన్నత స్థాయిలో నాయకులు ఫోన్‌లు చేసి ఒత్తిడి తీసుకురావడం, ఇంకా వినకపోతే బెదిరింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయం విషయంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జోక్యం చేసుకుని ఒక విధానం అమలుచేయాలని కోరారు. కాగా జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి పన్నుల వసూళ్లపై నిబంధనలు పాటించాలని కార్యదర్శులను ఆదేశించామని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తెలిపారు. గత ఏడాది కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి రూ.1.5 కోట్ల మేరు అధికంగా వచ్చినట్టు చెప్పారు. పది వేల చ.అ. విస్తీర్ణంలో ఉన్న వాటి నుంచి పన్నుల వసూళ్ల విషయంలో నిబంధనలు అమలు చేస్తామని స్పష్టంచేశారు.

గోశాల టు కబేళా!

... 5వ పేజీ తరువాయి

నిర్వాహకులకు పశులను అప్పగించిన తర్వాత అకనాలెడ్జ్‌మెంట్ తీసుకుని రికార్డుల్లో ఎన్నిఆవులు, దూడలను అప్పగించారో నమోదుచేయాలి. నిరుపేదలు, పాడి పెంపకంపై ఉత్సాహం చూపేవారికి అక్కడి నిర్వాహకులు వాటిని ఉచితంగా అందజేయాలి. ఆ సమయంలో వారి ఆధార్ కార్డు జెరాక్స్, చిరునామా, ఫోన్ నంబరు రికార్డుల్లో నమోదుచేయాలి.

అక్రమంగా కబేళాకు

ఇలా గోశాలలకు చేరిన ఆవులు తిరిగి అడ్డదారుల్లో కబేళాకు తరలిపోతున్నాయి. కబేళా నిర్వాహకులు గోశాలలను నిర్వహించే వారితో ఇప్పటికే మిలాఖత్ అయిపోయారు. వారికి డబ్బు ఆశచూపించి, పశుపోషణకు ముందుకు వచ్చిన రైతులకు అప్పగించినట్టుగా రికార్డుల్లో రాయించి, కబేళాకు తరలిస్తున్నారు. ఇందుకోసం నకిలీ ఆధార్‌కార్డు నంబర్లు, ఇతర పత్రాలు సమర్పిస్తున్నట్టు సమాచారం. ఈ అక్రమానికి గోశాలల నిర్వాహకులు పూర్తిగా సహకరిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు చర్యలు నిష్ఫలమవుతున్నాయి.

ఎవరిది బాధ్యత

గోశాలల నుంచి మళ్లీ కబేళాలకే ఆవులు తరలిపోతున్న సమాచారం పోలీసుల వద్ద ఉన్నప్పటికీ, వారు పట్టించుకోవడం లేదు. అప్పగించిన ఆవులు ఎలా ఉన్నాయి?, ఎవరికైనా ఉచితంగా పోషణకు అందజేశారా, వారి వద్ద ఆవులున్నాయా?...లాంటి తనిఖీలు చేపట్టడం లేదు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తే ఆ పని పశుసంవర్ధకశాఖ అధికారులదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు నగరంలో ఏయే పోలీస్ స్టేషన్లలో గోవుల అక్రమ రవాణాపై ఎన్ని కేసులు నమోదుచేశారు?, పట్టుకున్న ఆవులను ఏ గోశాలకు అప్పగించారు?, అక్కడ వాటి పరిస్థితి ఏమిటనే దానిపై సీపీ శంఖబ్రతబాగ్చి ఆరా తీస్తే గోవధ నెట్‌వర్క్ బయటపడుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఖాళీగానే డీఆర్వో, ఆర్డీవో పోస్టులు!

... 5వ పేజీ తరువాయి

నిర్వహణకు ఏర్పాట్లు వంటివి కలెక్టర్/జేసీకి తోడుగా డీఆర్వో పర్యవేక్షిస్తారు. సదస్సుల నిర్వహణ, ప్రముఖులకు వసతి తదితర ఏర్పాట్ల కోసం కలెక్టరేట్ ఉద్యోగులు/సెక్షన్ సూపరింటెండెంట్లు ఎప్పటికప్పుడు డీఆర్వోతో చర్చిస్తారు. అనంతరం ఆయన కలెక్టర్/జేసీతో చర్చిస్తుంటారు. అయితే మొన్న భాగస్వామ్య సదస్సుకు సంబంధించి అనేక అంశాలపై ఇన్‌చార్జి డీఆర్వో బాధ్యతలు నిర్వర్తించిన జేసీతో నేరుగా చర్చించే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జేసీ ఐఏఎస్ అధికారి కావడంతో డీఆర్వో వద్ద ఉన్న చనువు ఉండదు. ఏదైనా జేసీ సీసీ ద్వారా సమాచారం చేరవేయాల్సి ఉంటుంది.

భాగస్వామ్య సదస్సు సమయంలో కీలక అధికారులు లేని వెలితి కనిపించింది. ఈ విషయం జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి నివేదించినా కొత్తవారిని నియమించలేదు. డీఆర్వోగా సీనియర్ ఎస్డీసీలలో ఒకరిని నియమించినా వెసులుబాటు కలుగుతుంది. ఇదిలావుండగా విశాఖ ఆర్డీవోగా రావడానికి శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన సూర్యకళ యత్నించారని ప్రచారం సాగుతుంది. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల ద్వారా ఆమె ప్రయత్నించగా కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేశారని రెవెన్యూ వర్గాల్లో చర్చ సాగుతుంది. చివరకు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే అభియోగంతో ఆమెను ఏసీబీ అరెస్టు చేసింది. మరో వివాదాస్పద అధికారి విశాఖ ఆర్డీవోగా రావడానికి యత్నిస్తున్నారని, కూటమి నేతలు కొందరు సిఫారసు చేశారని చెబుతున్నారు. ఎంతో కీలకమైన విశాఖ ఆర్డీవోగా మంచి ట్రాక్ రికార్డు ఉన్న అధికారిని నియమించాలని ఉద్యోగులు కోరుతున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి ఏర్పాట్లకు డీఆర్వో, ఆర్డీవో స్థాయి అధికారుల సేవలు అవసరం కావడంతో ప్రభుత్వం వెంటనే ఆ రెండు పోస్టులను భర్తీచేయాలని కోరుతున్నారు.

కాఫీ కొనుగోలు లక్ష్యం 1,175 టన్నులు

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల నుంచి ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 1,175 టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేయాలని అధికారులను గిరిజన సహకార సంస్థ ఎండీ, వైస్ చైర్‌పర్సన్ కల్పనా కుమారి ఆదేశించారు. బీచ్‌రోడ్డులోని జీసీసీ కార్యాలయంలో శనివారం డివిజన్లు, సొసైటీల బాధ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా పనితీరును విశ్లేషించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవహారాలు, ఈ ఏడాది నవంబరు నెల వరకూ చేసిన వ్యాపారంతో పోల్చి లక్ష్యాలు నిర్దేశించారు. గత ఏడాది అటవీ, వ్యవసాయ ఉత్పత్తులు రూ.3.78 కోట్లతో కొనుగోలు చేయగా, ఈ ఏడాది ఇప్పటివరకూ 2.37 కోట్ల మేర చేశారని, గత ఏడాది సూపర్ బజార్ల ద్వారా రూ.3.09 కోట్లు అమ్మకాలు చేయగా, ఈ నవంబరు వరకు రూ.3.13 కోట్లు చేశారని పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల ద్వారా గత ఏడాది రూ.147 కోట్లు టర్నోవర్ జరగ్గా, నవంబరు నాటికే రూ.152 కోట్లు దాటిందన్నారు. ఎల్‌పీజీ గ్యాస్ విక్రయాలు గత ఏడాది రూ.18 కోట్లు కాగా, నవంబరు నాటికి రూ.16 కోట్లు చేశారన్నారు. జీసీసీ వార్షిక లక్ష్యం రూ.620.16 కోట్లు కాగా ఈ నవంబరు వరకు రూ.240.48 కోట్లు చేశారని, మిగిలిన లక్ష్యం సాధించాలని ఆదేశించారు. కాఫీ ధర అరెబికా పార్చ్‌మెంట్‌కు కిలో రూ.450, చెర్రీకి కిలో రూ.270, రోసబస్టా చెర్రీ కాఫీకి రూ.170 చొప్పున రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీసీసీ కార్యాలయం ఉన్నతాధికారులు, డివిజనల్ మేనేజర్లు, సొసైటీ మేనేజర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జీసీసీ ఎండీ

బస్సు కింద పడి వ్యక్తి మృతి

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బస్సు వెనుక చక్రాల కింద పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన తాటిచెట్లపాలెం బస్టాప్‌లో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి... ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి గాజువాకకు వెళ్తున్న 38 నంబరు సిటీ బస్సు శనివారం రాత్రి తాటిచెట్లపాలెం బస్టాప్‌లో ఆగింది. ప్రయాణికులు దిగిన తరువాత బయలుదేరింది. ఇంతలో బస్సు కింద ఎవరో పడిన శబ్దం వచ్చింది. బస్సు ఆపి చూసే సరికి వెనుక చక్రాల కింద ఓ వ్యక్తి మృతిచెందాడు. శరీరం నుజ్జయిపోయింది. నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుడు భీమవరపు దేముడు (58)గా గుర్తించారు. పూర్ణ మార్కెట్ వద్ద చెత్త ఏరుకుని జీవిస్తుంటాడని లెప్రసీ కాలనీ నుంచి అంజనేయస్వామి ఆలయం వైపు జాతీయ రహదారి దాటుతుండగా ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


దేముడు (ఫైల్ ఫొటో)

శబరిమలై బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శబరిమలై యాత్రకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. శబరిమలై స్పెషల్ బస్సును శనివారం విశాఖపట్నం డిపోలో ప్రారంభించారు. 5,6,7 రోజుల యాత్రా స్పెషల్స్‌గా గరుడ, గరుడ ప్లస్, ఇంద్ర, ఏసీ, నాన్ ఏసీ సర్వీసులు నడుపుతున్నామన్నారు. 35 మంది భక్తులు బృందంగా వస్తే బస్సులు నడుపుతామన్నారు. కార్యక్రమంలో గంగాధర్, మణిమాధురి, అరుణకుమారి, హిమబిందు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నూతన విధానంలో పాఠాలు బోధించాలి

» జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్

డాబాగార్డెన్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోధనాంశాల్లో ఉపాధ్యాయులు రిసోర్స్‌పర్సన్‌గా తయారు కావాలని డీఈఓ ఎన్.ప్రేమ్‌కుమార్ సూచించారు. డాబాగార్డెన్స్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ హై స్కూల్‌లో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మహారాణిపేట మండలంలోని పది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తొలిసారి ఇటువంటి సమావేశాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సబ్జెక్టులకు సంబంధించి ఏ పాఠ్యాంశాన్ని అయినా చెప్పేలా తయారుకావాలన్నారు. ఎప్పటికప్పుడు నూతన విధానాలతో బోధన జరగాలని సూచించారు. ఎంఈఓ 1, ఎంఈఓ 2 పైడపునాయుడు, పుష్యరాగం, హెచ్ఎం ఆర్‌వీవీఎస్ నాగభూషణం సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

కంచరపాలెం: ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శనివారం జీవీఎంసీ ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో వృత్యంతర శిక్షణ నిర్వహించారు. క్లస్టర్ హెచ్ఎం ఎం.రాజ్యలక్ష్మి ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. ఆర్పీలుగా పీఎస్ఎన్ మూర్తి, కె.విఘ్నేశ్వరరావు తర్ల్, ఎఫ్ఎల్ఎన్ తదితర అంశాలపై బోధనను వివరించారు. అసెస్‌మెంట్ పుస్తకాలు మూల్యాంకనం, సమ్మేటివ్ మార్కుల అప్‌డేషన్, ఎక్కువ రోజులు హాజరు కాని విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. సీఆర్పీ చైతన్య టీచ్ టూల్ పరిశీలన తెలియజేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

10వ వార్డులో యూజీడీ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, కార్పొరేటర్ రామలక్ష్మీరాజశేఖర్

ఆరిలోవ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీకి చెందిన 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిలరామలక్ష్మీరాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో గల ఇందిరానగర్ యూజీడీ పనులకు జీవీఎంసీ రూ.34.6 లక్షల నిధులు కేటాయించిందని తెలిపారు.ఈ పనులు త్వరితగతిని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో 10వ వార్డు టీడీపీ కార్యదర్శి వెంకటరావు, క్లస్టర్ ఇన్‌చార్జి రాజేష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కెరీర్ ప్లానింగ్‌తోనే ఉజ్వల భవిష్యత్తు

ఏయూ వీసీ రాజశేఖర్



బోటనీ వర్క్‌షాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచే విద్యార్థులు కెరీర్ ప్లాన్ చేసుకోవాలని ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు రెండేళ్ల కాలాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరికులమ్ తెలుసుకోవడం, లభించే జ్ఞానం, ఫలితాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. హాస్టల్ మెస్‌ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని, వివిధ కమిటీల్లో చురుకైన భూమిక వహించాలని సూచించారు. విద్యార్థులను క్రీడా సాంస్కృతిక అంశాల్లో భాగం చేసేలా స్టూడెంట్ వెల్ఫేర్ కౌన్సిల్, వసతుల కల్పన దిశగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశామని, వాటితో కలిసి పని చేయాలని సూచించారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించాలన్నారు. అభ్యసనం నిరంతర ప్రక్రియని, పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు వర్తమాన శాస్త్ర సంబంధిత అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, విద్యార్థులు ఆలోచనలను పంచుకున్నారు.

టేబుల్ అజెండాలో ముఖ్యమైన అంశాలా?

కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమైన అంశాన్ని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండాగా చేర్చడం అభ్యంతకరమైన విషయమని 22వ వార్డు కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అత్యంత ముఖ్యమైన అంశాన్ని అత్యవసరంగా టేబుల్ అజెండాలో 42వ అంశంగా చేర్చడంపై అనేక అనుమానాలు ఉన్నాయని సందేహం వ్యక్తం చేశారు. అత్యవసర అంశంగా చేర్చిన దానికి సంబంధించి జీవీఎంసీ రిమార్కులు లేకుండా భూమి బదలాయింపు విషయంపై రెవెన్యూ శాఖ అభిప్రాయాన్ని కౌన్సిల్ సమావేశంలో హడావిడిగా తీసుకురావడంపై ఆయన తన అసమ్మతి తెలిపారు. భూమిలో అనధికార ఆక్రమణదారులు వారి వివరాలు రికార్డుల్లో లేనపుడు గ్రామసభలో గుర్తించామని చెప్పడం ఎంతమాత్రం సబబు కాదన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సమావేశంలో చర్చ జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కడు రమ్యంగా కూచిపూడి నృత్యప్రదర్శనలు



ప్రదర్శన ఇస్తున్న కళాకారిణి

మద్దిలపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన నాట్య సన్నిధాలయ హెరంబా డ్యాన్స్ ఫెస్టివల్-25లో ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. గురు హరే రామమూర్తి శిష్యురాలు సన్నిధా రాజ సాగి, ఉన్ని కృష్ణన్ శిష్యురాలు మీరున్నా లేని శివకుమార్, మృదుల శివకుమార్‌ల నృత్యాలు రక్తికట్టించాయి. హర్షిని భూపతిరాజు శ్రీసాయి వెంకటగంగాధర్, లక్ష్మీ వెంపటమ్మ కూచిపూడి నృత్యాలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పారిశ్రామికవేత్త జీఎస్ రాజు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించి మనదేశ సంస్కృతీసంప్రదాయాలు పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు ఎంఎస్ రాజు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ గురుహరి రామమూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రతిభ అభినందనీయం

రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు



బొప్పరాజుతో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల్లో విశాఖ జిల్లా ఉద్యోగులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో 37 పాయింట్లతో రెండోస్థానంలో నిలవడం సంతోషంగా ఉందని రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో శనివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, విధి నిర్వహణలో ఐకమత్యంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉమ్మడి హక్కుల సాధనకు సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు వచ్చే ఏడాది ఫిబ్రవరి ఐదోతేదీన రాష్ట్ర జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అమరావతి జేఏసీ జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఏ త్రినాథరావు, కార్యదర్శి పేర్ల శ్యాంప్రసాద్, వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మిరెడ్డి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పాలనాధికారి బీవీ రాణి, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపంలో దేవస్థానం క్యాలెండర్లు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన డైరీలు, క్యాలెండర్లు ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణమండపం వద్ద లభ్యమవుతున్నాయని దేవస్థానం మేనేజర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఏడాదికి చెందిన నూతన డైరీలు పెద్దవి, చిన్నవి, పన్నెండు పేజీల దేవస్థానం క్యాలెండరు, టేబుల్ టాప్ క్యాలెండర్, తెలుగు పంచాంగాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విక్రయదారులు నేరుగా వచ్చి, కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రాల అందజేత



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, టీడీపీ యువనేత ప్రతాపరుద్ర

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు సంబంధించిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఆయా దరఖాస్తుదారులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఎంవీపీలోని ఎమ్మెల్యే తన కార్యాలయంలో శనివారం మంజూరు పత్రాలను అందజేశారు. ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ ప్రాంతానికి చెందిన బొత్స శ్యామ్‌కుమార్‌కు రూ.66,901లు, ఆరిలోవ చివరి బస్టాప్ ప్రాంతానికి చెందిన బేత లలితకు రూ.2,36,267లు, ఆరిలోవ అయిదో సెక్టర్‌కు చెందిన దారపురెడ్డి శ్రీధర్‌కు రూ.1,38,240లు,ధారపాలేనికి చెందిన పత్తిపాటి పెద్దిరాజుకు రూ.1,36,136లు మంజూరయ్యాయి. కార్యక్రమంలో టీడీపీ యువనేత వెలగపూడి ప్రతాప్ రుద్ర, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణ దరఖాస్తుకు 25 వరకు గడువు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్‌లో విశాఖ జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. డిగ్రీ పూర్తి చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్ష మించకుండా ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పది, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్, పాన్ తదితర జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఆరో సెక్టరులో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు : 94925 69177లో సంప్రదించాలని కోరారు.

సింహాద్రిపురంలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వెంకోజీపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డు సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఇతర వార్డు నాయకులు, జేడీఎస్ హాస్పిటల్ (ఏఎంజీ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బీపీ, షుగర్, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు రాయితీ కల్పిస్తూ కార్డులను ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, బోర ధనరెడ్డి, టీడీపీ 15వ వార్డు ఉపాధ్యక్షుడు బోను సూరిబాబు, స్థానిక నేతలు కె.మహేశ్, పెంటకోట ప్రకాష్, రాము, గౌరీ శంకర్, కర్రి రవి, సన్యాసమ్మ, కౌసల్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి.గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య(గోపాల పట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ).
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక).
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్యకిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

మాలధారణ స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

ఆరిలోవ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డులోని సంజయ్ గాంధీ కాలనీలో వెలసిన పోలమాంబఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి శబరి పీఠంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,టీడీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ అన్న ప్రసాదాన్ని అయ్యప్ప మాలధారులతో పాటు భవానీమాలధారులు కూడా స్వీకరించాలని ఆయన కోరారు. ఈ నెల 24న పీఠం ప్రాంగణంలో అంబలం పూజ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కోడిబోయిన అప్పలరాజు, సీతారం స్వామి, బోనరి దిలిస్మా పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని నగర శాఖ గ్రంథాలయానికి సత్యసాయిబాబా భక్తులు బి.ఆనందరావు, పైడిరాజు కొన్ని పుస్తకాలను బహుమతిగా అందించారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు ఇతరత్రా ఏమైనా అవసరమైతే అందజేయడానికిసిద్ధంగా ఉన్నామని దాతలు హామీ ఇచ్చారు. దాతలకు గ్రంథాలయాధికారి ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 52, వంకాయలు (తెలుపు) 60, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 58, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 28, క్యారెట్ 56, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90,అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 36, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరుచిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	98
లైవ్ ధర	118
విత్ స్కిన్	206
స్కిన్‌లెస్	216

బీచ్ రోడ్డులో 'ఆంధ్ర కింగ్ తాలూకా' సందడి

ఉత్సాహంగా మ్యూజికల్ కన్సర్ట్ | ఆకట్టుకునేలా చిత్రంలోని గీతాల ఆలాపన | పాట పాడి అలరించిన హీరో రామ్



వేదికపై హీరో రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే, నటుడు ఉపేంద్ర చిత్రంలోని ఇతర తారాగణం, వేదికపై రాష్ట్ర హోం మంత్రి వి.అనిత



'పడు పడు.. లేచి నిలబడు..' అంటూ స్టెప్పులతో ప్రేక్షకులను అలరించిన హీరో రామ్

బీచ్ రోడ్డు, నవంబరు 22, (ఆంధ్రజ్యోతి) : సాగర తీరంలో సినీ తారలు తళుక్కుమన్నారు. శనివారం ఆర్కేబీచ్ వద్ద 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా సందడి నెలకొంది. కార్యక్రమంలో ఎనర్జిటిక్ స్టార్ హీరో రామ్ పోతినేని ప్రధానపాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' మ్యూజికల్ కన్సెర్ట్‌ను శనివారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సుమ యాంకరింగ్‌తో ఆటపాటలతో ఆహూతులను రంజింపజేశారు. పలు కళాకారులు తమ ఆటపాటలతో సాగర తీరం హోరెత్తింది. కార్యక్రమం వీక్షించేందుకు వేలాదిమంది రాకతో సముద్ర తీరం కోలాహలంగా మారింది. 'చిన్ని గుండెలో... చిన్ని ఆశతో..' అనే పాట కుర్రకారును అలరించింది. సాయంత్రం యువత నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డ్యాన్స్‌లు ఉర్రూతలూగించాయి. 'రంగురంగు తారలు... తొంగితొంగి చూస్తున్నాయి ఇలా..' అనే పాటతో తీరప్రాంతం మారుమోగింది. హీరో రామ్ తనదైన స్టైల్‌లో యాక్షన్, డ్యాన్స్, డైలాగ్స్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు ఉపేంద్ర ఒకకీలకపాత్రలో నటించడంపై విశేషం. ఈ సందర్భంగా హీరో రామ్ మాట్లాడుతూ విశాఖ బీచ్ అందాలు ఎంతో బాగున్నాయన్నారు. కొత్త తారలను ఆదరించడంలో విశాఖ ప్రేక్షకులు ముందు ఉంటున్నారన్నారు. ఇక్కడ షూటింగ్‌లు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ 'ఐ లవ్ యూ విశాఖ... ఐ లవ్ యూ విశాఖ పీపుల్' అంటూ విశాఖపై తన ఇష్టాన్ని ప్రకటించారు.

కాగా, ఈ సందర్భంగా ఈ చిత్ర కథానాయుడు రామ్ ఈ చిత్రం కోసం తాను రాసిన 'పడు పడు లేచి నిలబడు..' అనే గీతాన్ని వేదికపై ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్ర నవంబరు 27న థియేటర్లలో విడుదల కానుంది.

24న సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష

కంచరపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హెచ్‌ఆర్ పాలసీ అమలు, ఎంటీఎస్ వర్తింపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లతో ఈ నెల 24న పోరాట దీక్షకు సన్నద్ధమవుతున్నారు. ఏడేళ్లుగా ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. వినతులపై ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 24న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు, డిసెంబరు 10న చలో ఎస్పీడీ కార్యాలయానికి సిద్ధమవుతున్నారు. అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

అక్కయ్యపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బానాల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అబిద్‌నగర్ పార్కు వద్ద శనివారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఖాన్, రామకృష్ణ, శ్రీనివాస్, వెంకట్, బషీర్ పాల్గొన్నారు.

51వ వార్డులో పారిశుధ్యం అధ్వానం

- కాలువల్లో పేరుకుపోయిన చెత్త
- రహదారిపైకి చేరిన మురుగునీరు
- దుర్గంధంతో స్థానికులకు ఇక్కట్లు

మాధవధార, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ముఖ్యంగా 51వ వార్డులో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పారిశుధ్య నిర్వహణను వార్డు శానిటరీ సిబ్బంది గాలికొదిలేసి సేదతీరుతున్నారు. కాలువలు నిండి పోయి మురుగునీరు రోడ్లమీదకు చేరుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధులో డంపర్‌బిన్లు చెత్తతో నిండిపోతున్నా తరలించే నాథుడే కనిపించడంలేదు. దీంతో దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు.


కాలువలో పేరుకుపోయిన చెత్త


రహదారిపైకి చేరిన మురుగునీరు

జీవీఎంసీ 51వ వార్డు పరిధిలోకి వచ్చే హైవే రోడ్డు రాజీవ్‌నగర్, రామన్నకాలనీల వద్ద గెడ్డల నుంచి కాలువలు నేరుగా ఎప్పటికప్పుడు నిండి పోయి జాతీయ రహదారి సర్వీసు రోడ్డును ముంచెత్తుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలు సాగించలేక చోదకులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కాలువలకు మరమ్మతులు చేస్తూ, గెడ్డల పూడికలు తీస్తున్నా మురుగునీరు రోడ్లపైనే దర్శనమిస్తోంది. స్మార్ట్ సిటీగా చూపించడానికి అధికారులు ఎంతగా ప్రయత్నిస్తున్నా, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీల ఉదాసీన వైఖరి, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి హైవే దారులు, కాలనీరోడ్లు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రూ.7 కోట్లతో కన్యకాపరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణం

మహారాణిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ కురుపాం మార్కెట్ వద్ద గల కన్యాకా పరమేశ్వరి ఆలయాన్ని పునర్నిర్మిస్తామని కమిటీ అధ్యక్షుడు అరిశెట్టి దినకర్ తెలిపారు. వన్‌టౌన్ రోడ్డు విస్తరణలో ఆలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం తొలగించారని, దీంతో పునర్నిర్మాణం చేపట్టాలని కమిటీ నిర్ణయించిందన్నారు. దీనికి సుమారు రూ.7 కోట్లు వెచ్చించాలని తీర్మానించామన్నారు. ప్రముఖులు పైడా కృష్ణప్రసాద్, కంకటాల మల్లిక్ ఆధ్వర్యంలో శనివారం పనులకు శ్రీకారం చుట్టారు. అర్చకులు, వేద పండితులతో ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా విఘ్నేశ్వరుని పూజ, మండపారాధన, కలశారాధన, త్రిశూల పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, అమ్మవారి విగ్రహారాధన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం బాలాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, హోమం, తదితర క్రతువులు నిర్వహించనున్నారు.

కేజీహెచ్‌లో 'సుభోజనం'

మహారాణిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శాంతి, ప్రేమ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు సత్యసాయి బాబా అని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అన్నారు. సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా శనివారం పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీహెచ్‌లో సుభోజనం నిర్వహించారు. ఈ ప్రతిఒక్కరూ సత్యసాయిని ఆదర్శం గా తీసుకొని ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా ఫౌండేషన్ అధ్యక్షుడు రమేశ్, ఆర్ఎంవో డాక్టర్ బంగారయ్య, సభ్యులు బి.వెంకటలక్ష్మి, ఆర్.భారతి, భాస్కర్, జి.రమేశ్, దేముడుబాబు, పి.శ్రీదేవి, లక్ష్మి, శ్యామల, ఆలీ, వెంకట్, తాతారావు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ అమలుపై హర్షం

డాబాగార్డెన్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత కార్మిక చట్టాలను సవరించి నాలుగు చట్టాలుగా అమల్లోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సీనియర్ కార్మిక నాయకుడు వీవీ వామనరావు అన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ ఆలోచన కార్మిక లోకానికి మంచి చేస్తుందన్నారు. ఉద్యోగులందరికీ నియామక పత్రాలు తప్పనిసరి చేయడం, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సహా ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా, కనీస వేతనాన్ని చట్టబద్ధమైన హక్కుగా నిర్ణయించడం ముదావహమన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నం, స్పోర్ట్స్ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర స్విమ్మింగ్ సంఘం చైర్మన్ కొంగర రవికాంత్, అధ్యక్షుడు ఎం.ఓబుల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ వెంకటరామ్, జిల్లా సంఘం ప్రతినిధులు, కోచ్‌లు పాల్గొన్నారు.

'మై రెస్టారెంట్'లో నిల్వ ఆహారం

... 5వ పేజీ తరువాయి

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు మాట్లాడుతూ రెస్టారెంట్‌లో సుమారు 30 కిలోల ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి వినియోగదారులకు వేడి చేసి వడ్డిస్తున్నట్టు గుర్తించామన్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. నగర పరిధిలోని అనేక హోటళ్లలో ఇదే తరహాలో నిల్వ ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని, కాబట్టి వినియోగదారులు హైజీన్ ఫుడ్ ఇస్తున్నదీ లేనిదీ చూసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

సందడిగా మాతృమూర్తుల సమ్మేళనం


కార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులు

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మాతృమూర్తుల సమ్మేళనాన్ని ద్వారకానగర్ టీవీఎస్ రావు శ్రీకృష్ణా విద్యామందిర్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. డాక్టర్ ధరణిప్రియ, డాక్టర్ పేకే జయలక్ష్మి, లింగం ఉజ్వల, అంజలి ప్రసాద్, హెచ్ఎం నర్మద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సప్తశక్తి సంఘంలో మహిళా ప్రబోధనపై ఉపన్యాసించారు. 'కుటుంబ ప్రబోధం'పై జయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్రను విశదీకరించారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి సందర్భంగా మహిళల గొప్పతనం, సామర్థ్యాన్ని డాక్టర్ ధరణి ప్రియ తెలిపారు. పలువురు మాతృమూర్తులను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కథా మందారం మధ్యతరగతి మందహాసం'


పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న అతిథులు, నిర్వాహకులు

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రచయిత బెహరా వెంకట సుబ్బారావు రాసిన సర్వ సభ్య రచనల సంపుటి 'మధ్య తరగతి మందహాసం' పుస్తక పరిచయ సభను శనివారం పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ఏపీ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ పుస్తకంలో మానవతా విలువలు గల కథలు ఉన్నాయన్నారు. 30 ఏళ్ల తరువాత పుస్తక రూపంలోకి తేవడం ముదావహమన్నారు. సుబ్బారావు కుమారుడు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పుస్తకాన్ని విజయనగరంలో ఆవిష్కరించామని, ఇక్కడ పరిచయం చేస్తున్నామన్నారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, సాహితీవేత్త డాక్టర్ డీవీ సూర్యారావు, జయంతి ప్రకాశ్‌శర్మ, సాహితీవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కిరండూల్ పాసింజర్ దంతెవాడ వరకే

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక కారణాల దృష్ట్యా విశాఖ-కిరండూల్ మధ్య నడిచే పాసింజర్ రైళ్ల సర్వీసుల గమ్యాలను కుదించారు. విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈనెల 23 నుంచి 28 వరకు దంతెవాడ వరకు, తిరుగు ప్రయాణంలోని 24 నుంచి 29 వరకు దంతెవాడ నుంచి విశాఖ చేరుకుంటుంది. దంతెవాడ, కిరండూల్ మధ్య రాకపోకలను రద్దుచేశారు.

నేడు వాకర్స్ క్లబ్‌లో ఉచిత వైద్య శిబిరం

మురళీనగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ వాకర్స్ క్లబ్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రుల సౌజన్యంతో కిడ్నీ, కంటి పరీక్షలు చేస్తారన్నారు. వాకర్స్ క్లబ్ కళా ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు


వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు స్పష్టం చేశారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో గల బీజేపీ కార్యాలయంలో శనివారం ప్రజావేదిక, ప్రజా దర్బార్ నిర్వహించారు. పలువురు తమ సమస్యలను వివరించి, వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి రెండు, పబ్లిక్ వర్క్స్ విభాగంలో మూడు సమస్యలు, పారిశుధ్యం, విద్యుత్, రైతుబజార్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు , వీఎంఆర్డీఏ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. కప్రివారి బ్రిడ్జికి ర్యాంప్ నిర్మించాలని వార్డు టీడీపీ అధ్యక్షురాలు బొడ్డేటి శ్రీదేవీమోహనరావు వినతి పత్రం ఇచ్చారు. ఆమె వెంట కన్నబాబు తదితరులున్నారు.

మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా సంజీవయ్య

- ఐజీ కార్యాలయం నుంచి బదిలీ

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్ సంజీవయ్యను విజయవాడ ఐజీ కార్యాలయం నుంచి అనకాపల్లి జిల్లా మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. ఆయన జోన్-1 అంటే ఉత్తరాంధ్రాకు చెందిన అధికారి. గతంలో మధురవాడ, భీమిలి కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. భీమిలిలో ఉన్నప్పుడు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఏసీబీ కేసు నమోదైంది. అది విచారణలో ఉంది. ఆ తరువాత ఆయన విజయవాడలోని ఐజీ కార్యాలయానికి వెళ్లిపోయారు. వైసీపీ హయాంలో రిజిస్ట్రేషన్ శాఖకు ఐజీగా ఒకరు డిప్యుటేషన్‌పై వెళ్లారు. ఆయన దగ్గర చేరి, ఎక్కడెక్కడి నుంచి ఎలా వసూళ్లు చేయవచ్చునో వివరించి, ఆ బాటలోకి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో ఐజీ కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్ కోసం సంజీవయ్య విశాఖపట్నం నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూటమి ప్రభుత్వం వచ్చాక విచారణ చేసింది. ఆ ఐజీ వెనక్కి వెళ్లిపోయారు. మరో ఐజీ వచ్చారు. అప్పుడు కూడా సంజీవయ్య కొన్నాళ్లు తన హవా నడిపించారు. స్వామి కార్యం, స్వకార్యం పూర్తి చేసుకుంటున్నారని తెలిసి పక్కనపెట్టారు. కొద్దినెలల క్రితం కొత్త ఐజీ బాధ్యతలు తీసుకున్నారు. సంజీవయ్యతో జాగ్రత్తగా ఉండాలని కొందరు సూచించడంతో దూరం పెట్టారు. రెండు రోజుల క్రితం అక్కడి నుంచి మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి జిల్లాలో మాడుగుల పెద్దగా ఆదాయం ఉండని ప్రాంతం. అక్కడ పనిచేసే సబ్ రిజిస్ట్రార్ మొన్న జూన్‌లో పదవీ విరమణ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌తోనే నడిపిస్తున్నారు. ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో సంజీవయ్యను నియమించారు. సోమవారం బాధ్యతలు చేపడతారని తెలిసింది. ఐటీవల విశాఖలో డీఐజీ కార్యాలయానికి వచ్చి మాడుగుల కాకుండా మరేదైనా పోస్టింగ్ కోసం యత్నించి విఫలమైనట్టు సమాచారం.

చూసీచూడనట్టు, పంచాయతీల్లో కనికట్టు!

... 5వ పేజీ తరువాయి

కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తాజాగా ఆదేశించారు. ఇదే పంచాయతీలో మరోచోట 10 వేల చ.అ.విస్తీర్ణంలో నిర్మించిన శీతల గిడ్డంగి యజమాని ఇప్పటివరకూ రూ.25 వేలు పన్ను చెల్లిస్తుండగా, ప్రస్తుత ఏడాదిలో రూ.90 వేలకు పెంచారు. ఈ గిడ్డంగి యజమాని వైసీపీ నాయకులకు సన్నిహితంగా ఉండడంతో గతంలో పన్ను నామమాత్రంగా విధించేలా కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చారు. రామవరం పంచాయతీలో శీతల పానీయాలు నిల్వ చేసే గోదాముకు నామమాత్రం పన్ను తప్ప ఎక్కువ వేయొద్దని కూటమి నేత ఒకరు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇలా వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు నడుస్తున్న భవనాలు, కల్యాణ మండపాల నుంచి నిబంధనల మేర పన్నులు రావడం లేదు. దీనివల్ల ఆయా పంచాయతీలు భారీగా ఆదాయం కోల్పోతున్నాయని ఆనందపురం మండలానికి చెందిన సర్పంచ్ ఒకరు వాపోయారు. ఉన్నత స్థాయిలో నాయకులు ఫోన్‌లు చేసి ఒత్తిడి తీసుకురావడం, ఇంకా వినకపోతే బెదిరింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయం విషయంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జోక్యం చేసుకుని ఒక విధానం అమలుచేయాలని కోరారు. కాగా జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి పన్నుల వసూళ్లపై నిబంధనలు పాటించాలని కార్యదర్శులను ఆదేశించామని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఎస్.వి.శ్రీనివాసరావు తెలిపారు. గత ఏడాది కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వాణిజ్య సముదాయాల నుంచి రూ.1.5 కోట్ల మేరు అధికంగా వచ్చినట్టు చెప్పారు. పది వేల చ.అ. విస్తీర్ణంలో ఉన్న వాటి నుంచి పన్నుల వసూళ్ల విషయంలో నిబంధనలు అమలు చేస్తామని స్పష్టంచేశారు.

గోశాల టు కబేళా!

... 5వ పేజీ తరువాయి

నిర్వాహకులకు పశులను అప్పగించిన తర్వాత అకనాలెడ్జ్‌మెంట్ తీసుకుని రికార్డుల్లో ఎన్నిఆవులు, దూడలను అప్పగించారో నమోదుచేయాలి. నిరుపేదలు, పాడి పెంపకంపై ఉత్సాహం చూపేవారికి అక్కడి నిర్వాహకులు వాటిని ఉచితంగా అందజేయాలి. ఆ సమయంలో వారి ఆధార్ కార్డు జెరాక్స్, చిరునామా, ఫోన్ నంబరు రికార్డుల్లో నమోదుచేయాలి.

అక్రమంగా కబేళాకు

ఇలా గోశాలలకు చేరిన ఆవులు తిరిగి అడ్డదారుల్లో కబేళాకు తరలిపోతున్నాయి. కబేళా నిర్వాహకులు గోశాలలను నిర్వహించే వారితో ఇప్పటికే మిలాఖత్ అయిపోయారు. వారికి డబ్బు ఆశచూపించి, పశుపోషణకు ముందుకు వచ్చిన రైతులకు అప్పగించినట్టుగా రికార్డుల్లో రాయించి, కబేళాకు తరలిస్తున్నారు. ఇందుకోసం నకిలీ ఆధార్‌కార్డు నంబర్లు, ఇతర పత్రాలు సమర్పిస్తున్నట్టు సమాచారం. ఈ అక్రమానికి గోశాలల నిర్వాహకులు పూర్తిగా సహకరిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు చర్యలు నిష్ఫలమవుతున్నాయి.

ఎవరిది బాధ్యత

గోశాలల నుంచి మళ్లీ కబేళాలకే ఆవులు తరలిపోతున్న సమాచారం పోలీసుల వద్ద ఉన్నప్పటికీ, వారు పట్టించుకోవడం లేదు. అప్పగించిన ఆవులు ఎలా ఉన్నాయి?, ఎవరికైనా ఉచితంగా పోషణకు అందజేశారా, వారి వద్ద ఆవులున్నాయా?...లాంటి తనిఖీలు చేపట్టడం లేదు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తే ఆ పని పశుసంవర్ధకశాఖ అధికారులదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు నగరంలో ఏయే పోలీస్ స్టేషన్లలో గోవుల అక్రమ రవాణాపై ఎన్ని కేసులు నమోదుచేశారు?, పట్టుకున్న ఆవులను ఏ గోశాలకు అప్పగించారు?, అక్కడ వాటి పరిస్థితి ఏమిటనే దానిపై సీపీ శంఖబ్రతబాగ్చి ఆరా తీస్తే గోవధ నెట్‌వర్క్ బయటపడుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఖాళీగానే డీఆర్వో, ఆర్డీవో పోస్టులు!

... 5వ పేజీ తరువాయి

నిర్వహణకు ఏర్పాట్లు వంటివి కలెక్టర్/జేసీకి తోడుగా డీఆర్వో పర్యవేక్షిస్తారు. సదస్సుల నిర్వహణ, ప్రముఖులకు వసతి తదితర ఏర్పాట్ల కోసం కలెక్టరేట్ ఉద్యోగులు/సెక్షన్ సూపరింటెండెంట్లు ఎప్పటికప్పుడు డీఆర్వోతో చర్చిస్తారు. అనంతరం ఆయన కలెక్టర్/జేసీతో చర్చిస్తుంటారు. అయితే మొన్న భాగస్వామ్య సదస్సుకు సంబంధించి అనేక అంశాలపై ఇన్‌చార్జి డీఆర్వో బాధ్యతలు నిర్వర్తించిన జేసీతో నేరుగా చర్చించే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జేసీ ఐఏఎస్ అధికారి కావడంతో డీఆర్వో వద్ద ఉన్న చనువు ఉండదు. ఏదైనా జేసీ సీసీ ద్వారా సమాచారం చేరవేయాల్సి ఉంటుంది.

భాగస్వామ్య సదస్సు సమయంలో కీలక అధికారులు లేని వెలితి కనిపించింది. ఈ విషయం జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి నివేదించినా కొత్తవారిని నియమించలేదు. డీఆర్వోగా సీనియర్ ఎస్డీసీలలో ఒకరిని నియమించినా వెసులుబాటు కలుగుతుంది. ఇదిలావుండగా విశాఖ ఆర్డీవోగా రావడానికి శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన సూర్యకళ యత్నించారని ప్రచారం సాగుతుంది. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల ద్వారా ఆమె ప్రయత్నించగా కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేశారని రెవెన్యూ వర్గాల్లో చర్చ సాగుతుంది. చివరకు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే అభియోగంతో ఆమెను ఏసీబీ అరెస్టు చేసింది. మరో వివాదాస్పద అధికారి విశాఖ ఆర్డీవోగా రావడానికి యత్నిస్తున్నారని, కూటమి నేతలు కొందరు సిఫారసు చేశారని చెబుతున్నారు. ఎంతో కీలకమైన విశాఖ ఆర్డీవోగా మంచి ట్రాక్ రికార్డు ఉన్న అధికారిని నియమించాలని ఉద్యోగులు కోరుతున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి ఏర్పాట్లకు డీఆర్వో, ఆర్డీవో స్థాయి అధికారుల సేవలు అవసరం కావడంతో ప్రభుత్వం వెంటనే ఆ రెండు పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

కాఫీ కొనుగోలు లక్ష్యం 1,175 టన్నులు

- జీసీసీ ఎండీ కల్పనాకుమారి


సమావేశంలో మాట్లాడుతున్న జీసీసీ ఎండీ

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల నుంచి ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 1,175 టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేయాలని అధికారులను గిరిజన సహకార సంస్థ ఎండీ, వైస్ చైర్‌పర్సన్ కల్పనా కుమారి ఆదేశించారు. బీచ్‌రోడ్డులోని జీసీసీ కార్యాలయంలో శనివారం డివిజన్లు, సొసైటీల బాధ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా పనితీరును విశ్లేషించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవహారాలు, ఈ ఏడాది నవంబరు నెల వరకూ చేసిన వ్యాపారంతో పోల్చి లక్ష్యాలు నిర్దేశించారు. గత ఏడాది అటవీ, వ్యవసాయ ఉత్పత్తులు రూ.3.78 కోట్లతో కొనుగోలు చేయగా, ఈ ఏడాది ఇప్పటివరకూ 2.37 కోట్ల మేర చేశారని, గత ఏడాది సూపర్ బజార్ల ద్వారా రూ.3.09 కోట్లు అమ్మకాలు చేయగా, ఈ నవంబరు వరకు రూ.3.13 కోట్లు చేశారని పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల ద్వారా గత ఏడాది రూ.147 కోట్ల టర్నోవర్ జరగ్గా, నవంబరు నాటికే రూ.152 కోట్లు దాటిందన్నారు. ఎల్‌పీజీ గ్యాస్ విక్రయాలు గత ఏడాది రూ.18 కోట్లు కాగా, నవంబరు నాటికి రూ.16 కోట్లు చేశారన్నారు. జీసీసీ వార్షిక లక్ష్యం రూ.620.16 కోట్లు కాగా ఈ నవంబరు వరకు రూ.240.48 కోట్లు చేశారని, మిగిలిన లక్ష్యం సాధించాలని ఆదేశించారు. కాఫీ ధర అరెబికా పార్చ్‌మెంట్‌కు కిలో రూ.450, చెర్రీకి కిలో రూ.270, రోసబస్టా చెర్రీ కాఫీకి రూ.170 చొప్పున రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీసీసీ కార్యాలయం ఉన్నతాధికారులు, డివిజనల్ మేనేజర్లు, సొసైటీ మేనేజర్లు పాల్గొన్నారు.

బస్సు కింద పడి వ్యక్తి మృతి


దేముడు (ఫైల్ ఫొటో)

సీతంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బస్సు వెనుక చక్రాల కింద పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన తాటిచెట్లపాలెం బస్టాప్‌లో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి... ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి గాజువాకకు వెళ్తున్న 38 నంబరు సిటీ బస్సు శనివారం రాత్రి తాటిచెట్లపాలెం బస్టాప్‌లో ఆగింది. ప్రయాణికులు దిగిన తరువాత బయలుదేరింది. ఇంతలో బస్సు కింద ఎవరో పడిన శబ్దం వచ్చింది. బస్సు ఆపి చూసే సరికి వెనుక చక్రాల కింద ఓ వ్యక్తి మృతిచెందాడు. శరీరం నుజ్జయిపోయింది. నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుడు భీమవరపు దేముడు (58)గా గుర్తించారు. పూర్ణ మార్కెట్ వద్ద చెత్త ఏరుకుని జీవిస్తుంటాడని లెప్రసీ కాలనీ నుంచి అంజనేయస్వామి ఆలయం వైపు జాతీయ రహదారి దాటుతుండగా ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమలై బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శబరిమలై యాత్రకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. శబరిమలై స్పెషల్ బస్సును శనివారం విశాఖపట్నం డిపోలో ప్రారంభించారు. 5,6,7 రోజుల యాత్రా స్పెషల్స్‌గా గరుడ, గరుడ ప్లస్, ఇంద్ర, ఏసీ, నాన్ ఏసీ సర్వీసులు నడుపుతున్నామన్నారు. 35 మంది భక్తులు బృందంగా వస్తే బస్సులు నడుపుతామన్నారు. కార్యక్రమంలో గంగాధర్, మణిమాధురి, అరుణకుమారి, హిమబిందు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నూతన విధానంలో పాఠాలు బోధించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్


ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

డాబాగార్డెన్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోధనాంశాల్లో ఉపాధ్యాయులు రిసోర్స్‌పర్సన్‌గా తయారు కావాలని డీఈఓ ఎన్.ప్రేమ్‌కుమార్ సూచించారు. డాబాగార్డెన్స్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ హై స్కూల్‌లో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మహారాణిపేట మండలంలోని పది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తొలిసారి ఇటువంటి సమావేశాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సబ్జెక్టులకు సంబంధించి ఏ పాఠ్యాంశాన్ని అయినా చెప్పేలా తయారుకావాలన్నారు. ఎప్పటికప్పుడు నూతన విధానాలతో బోధన జరగాలని సూచించారు. ఎంఈఓ 1, ఎంఈఓ 2 పైడపునాయుడు, పుష్పరాగం, హెచ్ఎం ఆర్‌వీవీఎస్ నాగభూషణం సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

కంచరపాలెం: ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శనివారం జీవీఎంసీ ఆర్పేట ఉన్నత పాఠశాలలో వృత్యంతర శిక్షణ నిర్వహించారు. క్లస్టర్ హెచ్ఎం ఎం.రాజ్యలక్ష్మి ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. ఆర్పీలుగా పీఎస్ఎన్ మూర్తి, కె.విఘ్నేశ్వరరావు తర్ల్, ఎఫ్ఎల్ఎన్ తదితర అంశాలపై బోధనను వివరించారు. అసెస్‌మెంట్ పుస్తకాలు మూల్యాంకనం, సమ్మేటివ్ మార్కుల అప్‌డేషన్, ఎక్కువ రోజులు హాజరు కాని విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. సీఆర్పీ చైతన్య టీచ్ టూల్ పరిశీలన తెలియజేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా అంబలం పూజ

అగనంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలో శనివారం అయ్యప్ప అంబలం పూజను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సదర్భంగా అరటిడొప్పలతో స్వామివారి ఆలయాన్ని తయారు చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పూజలు, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారికి సహస్ర నామార్చన

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మార్గశిర మాసం మొదటి శనివారం సందర్భంగా షీలానగర్‌లోని బాలాజీ దివ్యక్షేత్రం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా శనివారం వేకువజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను చేశారు. అనంతరం ఊరేగింపుగా తీసుకువచ్చి పూజలు, నక్షత్ర హారతి, కుంభ హారతి నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

'విజ్ఞాన్'లో డ్రోన్ ఎక్స్‌పో

అగనంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు శనివారం అక్షయ ఏరోస్పేస్ ఆధ్వర్యంలో డ్రోన్ ఎక్స్‌పోను నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జె.సుధాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత గురించి విద్యార్థులకు వివరించారు. ఏరియల్ మ్యాపింగ్, డ్రోన్ తయారీ, ఏఐ అధారిత, సాకేంతికత గూర్చి విద్యార్థుల భవిష్యత్తు, కేరీర్‌కు దోహదపడే అవకాశాలపై అవగాహన కల్పించేందకు ఏరోస్పేస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం అక్షయ ఏరోస్పేస్ విజ్ఞాన్ ఎంవోయూ చేసుకుంది.

సీసీ కెమెరాలతోనే భద్రత

» క్రైమ్ ఎస్ఐ సూరిబాబు

పెందుర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భద్రతకు సీసీ కెమేరాలు తప్పనిసరి అని క్రైమ్ ఎస్ఐ సూరిబాబు అన్నారు. పెందుర్తి నేర విభాగ పోలీసుల ఆధ్వర్యంలో గుర్రమ్మపాలెంలో ఉన్న అమెజాన్ గోదాం సిబ్బందికి నేరాల నియంత్రణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఆధారాలతో నేరాలను నియంత్రివచ్చని అన్నారు. అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. పార్కింగ్ చేసే సమయంలో తమ వాహనాలకు సక్రమంగా లాకింగ్ చేయాలన్నారు. ఏపీపీఐసీ ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని సూచించారు.

వెంకటాద్రిపై వైద్య శిబిరం

పెందుర్తి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):స్థానిక వెంకటాద్రిపై ఉన్న వెంకటేశ్వరుని ఆలయ ప్రాంగణం, సుదర్శన కల్యాణ మండపంలో మెడికవర్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయరు పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెందుర్తిలో కార్పొరేట్ ఆస్పత్తులు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ శిబిరంలో 300 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం మందులు పంపిణీ చేశారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 52, వంకాయలు (తెలుపు) 60, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 58, బీరకాయలు 60, ఆనపకాయ34, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 28, క్యారెట్ 56, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ(పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్ద చిక్కుడు 56, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 36, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడదుంపలు38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరు చిక్కుడు 60, కూర పెండలం36, పనసపొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట)7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, క్యాప్సికమ్‌ కాదు కర్రపెండలం 22, మామిడిఅల్లం 64, బొప్పాయి34, జామకాయలు(కిలో) 50.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	98
లైవ్ ధర	118
విత్ స్కిన్	206
స్కిన్‌లెస్	216

బీచ్ రోడ్డులో 'ఆంధ్ర కింగ్ తాలూకా' సందడి

» ఉత్సాహంగా మ్యూజికల్ కన్సర్ట్ » ఆకట్టుకునేలా చిత్రంలోని గీతాల ఆలాపన » పాట పాడి అలరించిన హీరో రామ్



వేదికపై హీరో రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే, నటుడు ఉపేంద్ర, ఇతర తారాగణం, రాష్ట్ర హోంమంత్రి అనిత

బీచ్ రోడ్డు, నవంబరు 22, (ఆంధ్రజ్యోతి) : సాగర తీరంలో సినీ తారలు తళుక్కుమన్నారు. శనివారం ఆర్కేబీచ్ వద్ద 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా సందడి నెలకొంది. కార్యక్రమంలో ఎనర్జిస్టిక్ స్టార్ హీరో రామ్ పోతినేని ప్రధానపాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' మ్యూజికల్ కన్సర్ట్ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విచ్చేశారు. సుమ యాంకరింగ్‌తో ఆటపాటలతో ఆ హఠాతులను రంజింపజేశారు. పలు కళాకారులు తమ ఆటపాటలతో సాగర తీరం హోరెత్తింది. కార్యక్రమం వీక్షించేందుకు వేలాదిమంది రాకతో సముద్ర తీరం కోలాహలంగా మారింది. 'చిన్ని గుండెలో... చిన్ని ఆశతో..' అనే పాట కుర్రకారును అలరించింది. సాయంత్రం యువత నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డ్యాన్స్‌లు ఉర్రూతలూగించాయి.'రంగురంగు తారలు... తొంగితొంగి చూస్తున్నాయి ఇలా..' అనే పాటతో తీర ప్రాంతం మారుమోగింది. హీరో రామ్ తనదైన స్టైల్‌లో యాక్షన్, డ్యాన్స్, డైలాగ్స్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు ఉపేంద్ర ఒక కీలక పాత్రలో నటించడంపై విశేషం.

ఈ సందర్భంగా హీరో రామ్ మాట్లాడుతూ విశాఖ బీచ్ అందాలు ఎంతో బాగున్నాయన్నారు. కొత్త తారలను ఆదరించడంలో విశాఖ ప్రేక్షకులు ముందు ఉంటున్నారన్నారు. ఇక్కడ షూటింగ్‌లు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ 'ఐ లవ్ యూ విశాఖ... ఐ లవ్ యూ విశాఖ పీపుల్ ' అంటూ విశాఖపై తన ఇష్టాన్ని ప్రకటించారు.

కాగా, ఈ సందర్భంగా ఈ చిత్ర కథానాయుడు రామ్ ఈ చిత్రం కోసం తాను రాసిన 'పదు పదు లేచి నిలబడు.' అనే గీతాన్ని వేదికపై ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్ర నవంబరు 27న థియేటర్లలో విడుదల కానుంది.

నేడు జీవీఎంసీ వద్ద ఉక్కు కార్మికుల ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉక్కు ఉద్యోగుల వేతనాలను ఉత్పత్తితో ముడిపెట్టవద్దని, పెండింగ్ జీతాలు చెల్లించాలని, ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలనే డిమాండ్లతో ఆదివారం జీవీఎంసీ వద్ద ధర్నా నిర్వహించనున్నామని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జరిగే ధర్నాలో ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని కోరారు.

సివిల్స్ శిక్షణ దరఖాస్తుకు 25 వరకు గడువు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్‌లో విశాఖ జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. డిగ్రీ పూర్తి చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్ష మించకుండా ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పది, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్, పాన్ తదితర జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఆరో సెక్టరులో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు : 9492569177లో సంప్రదించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

వేపగుంట నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 94వ వార్డు వేపగుంట జోనల్ కార్యాలయంలో శనివారం అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ బల్లా శ్రీనివాసరావు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ నిధులతో ఈ దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అందరి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్మికులకు సదుపాయా కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు జడ్సీ హెచ్ శంకరరావు పేర్కొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

మల్కాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వైద్యకళాశాలలను ప్రైవేటుపరం చేయవద్దంటూ వైసీపీ నాయకులు కోటి సంతాకాల సేకరణ శనివారం చేపట్టారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాశాలలను నడిపితే అన్ని రంగాల ప్రజలకు బాగుంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇంకోసారి పునారాలోచన చేసి ప్రభుత్వ ద్వారానే వైద్య కళాశాలను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జాబ్‌మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

» బీజేపీ గాజువాక ఇన్‌చార్జి కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జాబ్‌మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని బీజేపీ గాజువాక ఇన్‌చార్జి కరణం రెడ్డి నరసింగరావు అన్నారు. గాజువాకలో శనివారం నోవెల్ ఇన్స్‌టిక్, మ్యాజిక్ బస్సు సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న సంస్థల ప్రతినిధులతో మాట్లాడి యువతకు ఉపాధి కల్పించడంలో చేస్తున్న కృషి విశేషనీయమన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

పెదగంట్యాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీజేపీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు దేనంకొండ కృష్ణం రాజు అన్నారు. 64 వార్డు గంగవరంలో శనివారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన ముందుగా మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐకమత్యంగా ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ రాష్ట్ర మత్స్యకారుల సెల్ కన్వీనర్ గరికిన మాధవి, పైడిరాజులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలవురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

కొత్తపాలెంలో నవజాత శిశువుల వారోత్సవాలు

గోపాలపట్నం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువుల వారోత్సవాలను బెహరా నర్సింగ్ కళాశాల విద్యార్థులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువుల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాక్సినేషన్ తదితర విషయాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, బెహరా నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వేట్రాక్‌పై యువకుడి మృతదేహం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ రైల్వే ట్రాక్‌పై ఓ యువకుడి మృతదేహం ఉన్నట్టు శనివారం ఉదయం స్టీల్‌ప్లాంట్ పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతుడిని పెద గంట్యాడ దగ్గర సీతానగరానికి చెందిన నంబూరు అప్పారావు(33)గా గుర్తించారు. ట్రాక్‌పై తల, మొండెం వేర్వేరుగా ఉన్నాయి. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నదని స్టీల్ ప్లాంట్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గుడివాడ గురునాథరావుకు నివాళి

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రమించిన మాజీ మంత్రి గుడివాడ గురునాథరావును నేటి నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గురునాథరావు 24వ వర్ధంతిని మిందిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్ గురునాథరావు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వైభవంగా సత్యసాయి బాలవికాస్ వేడుకలు

వేపగుంట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 93వ వార్డు ప్రహ్లాదపురం సత్యసాయి ప్రార్థనా మందిరంలో సత్యసాయి శతజయంతి వేడుకల్లో భాగంగా శనివారం బాలవికాస్ దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయికి పూజలు, శివాలయం నుంచి గోశాల వరకు బాలవికాస్ విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రతిభ అభినందనీయం

రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



బొప్పరాజుతో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు

విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల్లో విశాఖ జిల్లా ఉద్యోగులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో 37 పాయింట్లతో రెండో స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ విజయంలో భాగస్వామ్యులైన అందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా రెవెన్యూఅసోసియేషన్ భవన్‌లో శనివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, విధి నిర్వహణలో ఐకమత్యంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉమ్మడి హక్కుల సాధనకు సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు వచ్చే ఏడాది ఫిబ్రవరి ఐదోతేదీన రాష్ట్ర జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అమరావతి జేఏసీ జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఏ త్రినాథరావు, కార్యదర్శి పేర్ల శ్యాంప్రసాద్, వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మిరెడ్డి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పాలనాధికారి బీవీ రాణి, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

'యువతకు ఉపాధి కల్పించడం హర్షణీయం'



ఎమ్మెల్యే గణబాబును సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

మల్కాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మెగా జాబ్‌మేళా ద్వారా నియోజకవర్గంలో అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం తరఫున కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే గణబాబుకు స్థానిక బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో చూపిస్తున్న చొరవ ఎంతో అభినందనీయమని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో దాదాపు 319 మందికి జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు రావడం తమకు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించాలి

» పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్

సబ్బవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించినప్పుడే పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయని పాఠశాల విద్యాశాఖ విశాఖ ప్రాంతీయ సంచాలకుడు డి. విజయభాస్కర్ అన్నారు. శనివారం సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలోనే వారి అలవాట్లు, తోటివారితో వ్యవహరించే తీరు, చదువుపట్ల శ్రద్ధ వంటి అంశాలను గమనించాలన్నారు. ఏమన్నా తేడాలు గమనిస్తే తల్లిదండ్రులకు తెలపాలని, అప్పుడు ప్రభుత్వ పాఠశాలల పట్ల వారిలో నమ్మకం, విశ్వాసం పెరుగుతుందన్నారు. పాఠాలు బోధనే కాకుండా ప్రతి రోజు విద్యార్థులతో నోట్స్‌లు రాయించి వాటిలో తప్పు ఒప్పులు దిద్దాలన్నారు. చదవడం కంటే రాస్తేనే విద్యార్థికి పాఠాలు గుర్తుంటాయని వివరించారు. దిద్దిన నోట్‌పుస్తకాలను తల్లిదండ్రులకు చూపించమని విద్యార్థులకు చెప్పాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టమైన విద్యాబోధన ఉంటుదని వారికి నమ్మకం కలుగుతుందన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు కనీసం 50 పేజీల నోట్స్ రాయని సందర్భాలూ ఉన్నాయని అన్నారు. ఏడాది చివర రెండు నెలల్లో టీచర్లు ఎక్కువ సెలవులు పెడుతుంటారని అన్నారు. సెలవల విషయంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడి మధ్య సమన్వయం ఉండాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో విద్యాబోధనలో టీచర్ల మధ్య పోటీ ఉందని, ఇది మంచి సాంప్రదాయమని ప్రశంసించారు. స్కూలు కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాశాఖధికాకారులు, ప్రధానోపాధ్యాయుడు, 90 మంది స్కూలు అసిస్టెంట్లు, 40 మంది ఎస్జీటీలు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపంలో దేవస్థానం క్యాలెండర్లు

ఎంవీపీ కాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన డైరీలు, క్యాలెండర్లు ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణమండపం వద్ద లభ్యమవుతున్నాయని దేవస్థానం మేనేజర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఏడాదికి చెందిన నూతన డైరీలు పెద్దవి, చిన్నవి, పన్నెండు పేజీల దేవస్థానం క్యాలెండరు, టేబుల్ టాప్ క్యాలెండర్, తెలుగు పంచాంగాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విక్రయదారులు నేరుగా వచ్చి, కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

ప్రణాళికతోనే శత శాతం ఉత్తీర్ణత

» డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు

గోపాలపట్నం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి విద్యాబోధన ప్రణాళికబద్ధంగా ఉండాలని డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మండంలోని పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనా విధానంలో మెళుకువలు పాటించి తరగతుల్లో పాఠ్యాంశాలు బోధించాని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలని సూచించారు. టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

» టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



కార్యకర్తతో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

శ్రీనగర్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మరింత కృషి చేయానలి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 71 వ వార్డు శ్రీనగర్ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రతాపరావు శనివారం 'నా కార్యకర్త'లో వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే పల్లాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలకు ఉన్నదని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.